నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | మే 23, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలి : కేటీఆర్



నవతెలంగాణ-వరంగల్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డి నీ గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వరంగల్ లో ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన వరంగల్ తూర్పు పట్టభద్రుల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి కేటీఆర్ హాజరై మాట్లాడారు. మహిళల మెడలో తాళిబొట్టు కొట్టేసే అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో విద్యుత్ కోతలు మొదలయ్యాయన్నారు. ఇందుకు మంగళవారం ఎంజీఎం ఆసుపత్రిలో 5గంటలు విద్యుత్ నిలిపోవడమే నిదర్శమన్నారు. రూ.2లక్షల రుణమాఫీ కాలేదు, రైతుబంధు రైతులకు రాలే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలే, వరికి రూ.500 బోనస్ దక్కలే రాష్ట్రంలో మోసాల పరంపర సాగుతుందన్నారు. కాంగ్రెస్‌నాయకులు పచ్చి మోసగాళ్లు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు కావాలంటే రాకేష్‌రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులను కోరారు.

ఈ కార్యక్రమంలో మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో మల్లగుల్లాలు - ఎవరికి వారే యమున తీరే



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పట్టభద్రుల నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి ఆ పార్టీ నేతలు సహకరించేట్టు కనిపించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీలోచేరి ఏకంగా పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థిగా పార్టీ టికెట్ ఇవ్వడంపట్ల పార్టీ సీనియర్ నేతలతోపాటు, ఉద్యమకారులు సైతం తీవ్ర ఆగ్రహంతో వున్నారని పార్టీవర్గాల్లో చర్చసాగుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మినహా మరోఎమ్మెల్యే లేకపోవడం గమనార్హం. 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ పార్టీ నేతలు సమావేశాలకు సైతం పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం గమనార్హం. కీలక నేతలు ప్రచార కార్యక్రమాలకు దూరంగా వుండడం కూడా ఆ పార్టీని తీవ్రంగా కలవరపరుస్తుంది. పట్టభద్రుల ప్రచారాన్ని పూర్తిగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ భుజాలపై వేసుకొని ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ తూర్పు, ములుగు, వర్ధన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్, డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో పెద్దగా ప్రచారం జరగడం లేదు. మిగతా నియోజకవర్గాల్లో ప్రచారం జరిగినా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ప్రచారం చేసిన దాఖలాలులేవు. దీంతో బీఆర్ఎస్ అధిష్టానం కలవరపడుతుంది. ఒకప్పుడు గులాబీ పార్టీకి కంచుకోటీ వున్న ఈ జిల్లాలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారాన్ని సమన్వయం చేసే నాధుడే కరువయ్యాడు.

వరంగల్,నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశొరెడ్డికి ఆ పార్టీ సీనియర్ నేతలు కలిసిరావడం లేదన్న ప్రచారం జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు బిజెపిని వీడి బిఆర్ఎస్‌లో చేరిన ఏనుగుల రాకేష్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రచారం చేయడం ఆ పార్టీలో కలకలం రేపింది. బహిరంగంగా ఎవరూ బయట పడకపోయినా, అంతర్గతంగా సీనియర్ నేతలు సహకరించడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి బీజేపీ టికెట్ ఆశించి భంగపడ్డ రాకేశొరెడ్డి బిజెపిని వీడి బిఆర్ఎస్‌లో చేరిన విషయం విధితమే.

తాజాగా పట్టభద్రుల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా రాకేశొరెడ్డిని ఎంపిక చేయడం పట్ల వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ సైతం ఆయనకు మద్దతు ఇవ్వడానికి విముఖతతో వున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పార్టీ కార్యక్రమాలను నిర్వహించడం లేదు. వర్ధన్నపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బిఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరడంతో ఆ నియోజకవర్గానికి ఇన్‌ఛార్జిని బిఆర్ఎస్ ఇప్పటికీ నియమించ లేదు. ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన బడే నాగజ్యోతి పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లోనూ పార్టీ కార్యక్రమాలు చురుగ్గా సాగడం లేదు.

పట్టభద్రుల ఎన్నికల ప్రచార కార్యక్రమాలు జిల్లా కేంద్రం, నియోజకవర్గ కేంద్ర స్థాయిలో తప్పా క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ నేతలు చేయడం లేదు. దీంతో బిఆర్ఎస్ అధిష్టానం కలవరపడుతుంది.

సమన్వయ బాధ్యతలు కేటీఆర్‌కే..

పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి నేతల మధ్య సమన్వయం కొరవడడం, అభ్యర్థిత్వం పట్ల పలువురు సీనియర్లలో వ్యతిరేకత వ్యక్తమవడంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్వయంగా సమన్వయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల ప్రచారంలో ముందంజలో వుంది. జిల్లా, నియోజకవర్గస్థాయిలో సమావేశాలు ముగించుకొని ఆయా వర్గాలతో నేరుగా ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో డీలాపడ్డ బిఆర్ఎస్ నేతలు పార్లమెంటు ఎన్నికలుసైతం ఆశాజనకంగా లేకపోవడంతో పట్టభద్రుల నియోజకవర్గంలో ప్రచారాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదు. పలు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలుసైతం ప్రధాన సమావేశాలకు రాకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది.

ముఖం చాటేస్తున్న సీనియర్లు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు పలువురు ప్రచారానికి ముఖం చాటేయడం ఆ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. పార్టీ బలహీనంగా మారిన నేపథ్యంలో సీనియర్ నేతలు దమ్కీ ఇస్తుండడం ఆ పార్టీకి సమస్యాత్మకంగా మారింది. తాజాగా జనగామ నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాకేష్‌కు సహకరించడం లేదన్న ప్రచారం జరుగుతుండడం గమనార్హం.

ఎంజీఎంను సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

ఎంజీఎం ఆసుపత్రిలో మంగళవారం సాయంత్రం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంపై జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం ఎంజీఎం ఆస్పత్రిలో క్షేత్రస్థాయిలోపర్యటించారు. ఆసుపత్రిలోని అన్నిజనరేటర్లు, అనుసంధానంలో ఉన్న వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ అంతరాయంకు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అంతరాయం జరిగిన సమయంలో ఎలాంటి వైద్య చికిత్సలను ఆపడం జరగలేదని సూపరింటెండెంట్ తెలిపారు. మంగళవారం సాయంత్రం 6.15 గంటలకు ఆసుపత్రిలో విద్యుత్ సరఫరాల్లో అంతరాయం ఏర్పడగా ఎన్పీడీసీఎల్ అధికారులను సంప్రదించగా తక్షణమే వారు స్పందించి విద్యుత్ జంపర్లు సరిచేసి అదేరోజు రాత్రి 8.45 గంటలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి డయాలసిస్ విభాగానికి తప్ప ఎమర్జెన్సీ వార్డులతో సహా అన్నివార్డులకు విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని సూపరింటెండెంట్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం కలగడానికి గల కారణాలపై, ఎంజీఎంలోని అన్ని జనరేటర్లు ఎలక్ట్రికల్ పరికరాలు సక్రమంగా పనిచేసే విధంగా వివరణాత్మక నివేదిక అందించాలని కోరారు. డయాలసిస్ విభాగానికి సంబంధించిన జనరేటర్ పనిచేయక పోవడంపై సంజాయిషి సమర్పించాల్సిందిగా ఎంజీఎం సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఆడిట్ రిపోర్ట్ ప్రకారం భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా క్రమం తప్పకుండా మెయింటెనెన్స్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఇన్చార్జ్ సూపరెండెంట్ రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్‌రావు, డిఈ మల్లికార్జున్, ఏడిఈ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

24న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష



నవతెలంగాణ-వరంగల్

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఈనెల 24న నిర్వహిస్తున్నామని వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలోని మూడేళ్ల ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటుగా, వ్యవసాయ డిప్లొమా, వెటర్నరీ డిప్లొమా ప్రవేశం కోసం జరిగే పాలీసెట్-2024 ను మే 24న ఉదయం 11గంటల నుండి 1.30 గంటల వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. వరంగల్ నగరంలోని 12 కేంద్రాల నుండి 5624 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. విద్యార్థులను పరీక్ష కేంద్రం లోనికి ఉదయం 10 గంటలకే అనుమతిస్తారని విద్యార్థులు తమ వెంట హెచ్‌బీ, 2 బీ బ్లాక్ పెన్సిల్, ఏరేసర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకు రావాలని సూచించారు. ఉదయం11 గంటల తరువా త ఒక్క నిమిషం ఆలస్యం అయినను,పరీక్ష కేంద్రం లోనికి అనుమతించ బడరని తెలిపారు. హాల్ టికెట్ మీద ఫోటో ప్రింట్ కాని వారు ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఐడి ప్రూఫ్, ఆధార్ కార్డు తెచ్చుకోవలెను. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసా యన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందన్నారు. వ్యవసాయం, వేటరినరీ డిప్లొ మా చేయాలనుకునే వారు అద నంగా జీవశాస్త్రం లో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలు పున: ప్రారంభం అయ్యేలోగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలని ఎంపీడీవో బి, గోవిందరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలు కమిటీల ద్వారా చేపట్టిన పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి తరగతులు పున ప్రారంభ అయ్యేలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, నీటి సరఫరా, స్లాబ్ ప్రహరీ గోడల నిర్మాణం, మరమ్మతులు చేపట్టాలని అన్నారు. మహిళా సంఘాలు విద్యాశాఖ అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం జూన్ 5లోగా గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఏక రూప దుస్తుల పంపిణీ విద్యార్థులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దయాకర్, ఇన్చార్జి హెచ్ఎం ఏ మాధవి, వివోఎం కోమల, సిఆర్‌సి సంపత్, యాదగిరి పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న కేటీఆర్



నవతెలంగాణ-గీసుగొండ

రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తన ఎస్కార్ట్‌లో ఎంజీఎం ఆస్పత్రికి పంపి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార నిమిత్తం నర్సంపేట వెళ్తున్న క్రమంలో నగరంలోని 16 వ డివిజన్ ధర్మారం వద్ద రోడ్డు ప్రమాదానికి గురై రోడ్డు పక్కన పడి ఉన్న అంజయ్య అన్న వ్యక్తిని చూసి తన కాన్వాయ్‌ని నిలిపి ఆ వ్యక్తిని తన ఎస్కార్ట్ ద్వారా ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

బిజీ షెడ్యూల్‌లో కూడా సమయాన్ని కేటాయించి తన వాహనంలో గాయపడిన వ్యక్తిని హాస్పిటల్‌కి పంపి కేటీఆర్‌ఉదారగుణాన్ని చాటుకున్నారని స్థానికులు కొనియాడారు.

మంత్రిని కలిసిన వైస్ ఎంపీపీ



నవతెలంగాణ-గీసుగొండ

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావును హైదరాబాద్‌లోని వారి నివాసంలో మండల వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు శ్రీనిధి నృత్య కళాక్షేత్ర గురువు పసుపులేటి సరిత శ్రీనివాస్, నృత్య కళాక్షేత్ర బృందం వున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన నృత్య కళ ప్రదర్శనలో గిన్నీస్ రికార్డు సాధించినటువంటి చిన్నారులను మంత్రి అభినందించారు.

నకిలీ విత్తనాలను ముందస్తుగానే అరికట్టాలి

నవతెలంగాణ-గీసుగొండ

రైతులకు నష్టంజరగకముందే ముందస్తుగా నకిలీ విత్తనాలను మార్కెట్లోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘ రాష్ట్ర కార్యదర్శి వీరగోని శంకరయ్య అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వీరగోని శంకరయ్య మాట్లాడుతూ అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే చేయించాలని అన్నారు. తడిసిన మక్కలు వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మడ్డి రాజారావు, కోటసాయిలు, పాషా, రత్నాకర్ రెడ్డి పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : ఆర్ఓ, కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

సాధారణ లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, ఎటువంటి లోటుపాట్లకు తావీయవద్దని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తో కలసి కౌంటింగ్ ఏర్పాట్లు, లెక్కింపు బందోబస్తుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడుఅసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో జరగనున్న దష్ట్యా కౌంటింగ్ కేంద్రాల్లో బారికేడింగ్ పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. మీడియా సెంటర్‌కు ప్రత్యేకహాల్ వసతులు టెలిఫోన్ ఎల్ఈడి స్క్రీన్ ఇంటర్నెట్ ఏర్పాటు చేయాలన్నారు. రవాణాకోసం డైరీ కేసులు ఏర్పాటు చేసుకోవడం ప్రవేశ ద్వారం మళ్ళింపు కోసం భోజన, టాయిలెట్స్ సక్రమంగా ఏర్పాట్లు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. గుర్తింపుకార్డులు కలిగిన వ్యక్తులను మాత్రమే అనుమతించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్స్ వద్దనే కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశా మన్నారు. తొలుత ఈవీఎంలను కౌంటింగ్ రూములకు షిఫ్ట్‌చేసి కౌంటింగ్ ప్రారంభిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు ప్రత్యేక టేబుల్‌లను ఏర్పాటు చేసి తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపును పూర్తిచేస్తా మన్నారు.

కౌంటింగ్ సెంటర్‌లో ప్రతి అసంబ్లీ సెగ్మెంట్‌కు టేబుల్స్ ఏర్పాటు చేసి ఇందుకు సంబంధించిన సిబ్బంది విధులు కేటాయింపునకు మూడు దశల్లో ర్యాండమైజేషన్లు నిర్వహించి టేబుల్‌వారిగా సిబ్బందిని మూడో ర్యాండమైజేషన్లో ఎంపిక చేసయనున్నట్లు తెలిపారు. వీరిలో కౌంటర్ సూపర్‌వైజర్స్, మైక్రోఅబ్జర్వర్లు, కౌంటర్ అసిస్టెంట్‌లు ఉంటారని తెలిపారు. వీరందరికీ గుర్తింపు కార్డులను జారీ చేస్తామని, అలాగే సంబంధిత రాజకీయ పార్టీల ఏజెంట్లకు కూడా గుర్తింపు కార్డులను జారీ చేస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రవేశించే వారికి సెల్‌ఫోన్ అనుమతి ఉండదని, ముందుగానే సెల్ ఫోన్ డిపాజిట్ చేసి రసీదు పొందాలని తెలిపారు.

జూన్ 4న ఉదయం ఎనిమిది గంటలకు ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుందన్నారు. ప్రతి రౌండ్ కు లెక్కింపు వివరాలను డిస్‌ప్లే బోర్డు నందు ప్రదర్శించడంతోపాటు, ఎన్‌కోర్‌నందు అప్డేట్ చేస్తామన్నారు. లెక్కింపు పూర్తయిన అనంతరం ఈవీఎంలను తిరిగి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి సీల్ వేస్తారని తెలిపారు. రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు, ప్రజలు ఓట్ల లెక్కింపు సజావుగా పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు.

ఏనుమాములలో ఏర్పాట్ల పరిశీలన

అనంతరం ఏనుమాముల మార్కెట్ యార్డులో నిర్వహించనున్న వరంగల్ మెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పి.ప్రావిణ్య జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారదర్శకతతో కూడిన ఏర్పాట్ల విషయంలో ఖచ్చితత్వం పాటించే విధానంలో చేపట్టవలసిన వాటిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు స్ట్రాంగ్ రూమ్ వద్ద నిర్వహించే విధులపై చర్చించారు. అనంతరం విజిటర్స్ రిజిస్టర్ లో వారు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డిపిఆర్ ఓ ఆయుబ్ అలీ, భగీరథ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ రామ్ కుమార్ రెడ్డి, పర్యవే క్షకులు విశ్వనారాయణ, చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఏఈ శ్రీకాంత్ తదితరులున్నారు.

లారీలు రాక... ధాన్యం ఎగుమతి కాక..!



- కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన ధాన్యం
- అకాల వర్షాలతో భయాందోళనలో రైతులు
- లారీల కోసం రైతుల ఎదురుచూపు
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-ఖానాపురం

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి, ధాన్యాన్ని ఎంతో కష్టపడి ఆరబోసి మ్యాచర్ వచ్చాక గన్ని సంచులు తీసుకొని బస్తాలు నింపి, కాంట వేసి ఇక పని పూర్తి అయింది అని అనుకునే సమయానికి ధాన్యం ఎగుమతికై లారీలు రాకపోవడంతో కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం నిలిచి పోయింది. రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించి మిల్లర్లకు ఎగుమతి చేయడానికి మండలంలో మొత్తం 19 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తొమ్మిదికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అదనంగా రైతుల సౌకర్యార్థం ఇతర రైతుమిత్ర తదితర సంఘాల సహకారంతో పది ఏర్పాటు చేసుకున్నారు. మండలం మొత్తం ప్రతి యాసంగి పంట సుమారు 6లక్షల బస్తాలను కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు మిల్లర్లకు ఎగుమతి చేస్తారు. ప్రస్తుతం కేవలం 1,20,000 బస్తాలను మాత్రమే ఎగుమతి చేశారు. ధాన్యం కొనుగోలు కేవలం 30శాతం పూర్తయి ఇంకా 70శాతం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి మిల్లర్లకు ఎగుమతి చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా లారీల కొరతతో రైతులు ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ఆరబోసి దాన్యం ఎగుమతి చేసే సమయానికి లారీలు అందకపోవడంతో కొనుగోలు కేంద్రాలలో లారీల కోసం రైతులు ఎదురు చూసే పరిస్థితి నెలకొన్నది. వాతావరణం లో చోటు చేసుకుంటున్న మార్పులతో ఘడియ ఘడియ గండం లాగా కొనుగోలు కేంద్రాలలో రైతులు భయాందోళన చెందుతున్నారు. గతవారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి మండలంలోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యాన్ని మూడు రోజులలో ఎగుమతి చేయాలని అధికారులను ఆదేశించారు. రోజుకు సుమారు నాలుగు నుండి ఆరు లారీల ధాన్యం ఎగుమతి జరిగేలాగా చర్యలు చేపట్టాలని సూచించారు. కానీ అధికారుల ఆదేశాలు మాకు ఏమీ పట్టవు అన్నట్టుగా... కొనుగోలుదారులు రోజుల తరబడి ధాన్యాన్ని మ్యాచర్ పేరుతో కొనుగోలు కేంద్రాలలో ఉంచి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరికి ధాన్యం మ్యాచర్ వచ్చిన సమయానికి గన్ని సంచులు అందించడం లేదని వాపోయారు. ప్రభుత్వం అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని సూచించడమే తప్ప ఆచరణలోకి రాలేదని రైతులు వెల్లడించారు. పది రోజులు ధాన్యం ఎగుమతిని పెంచేలా లారీలను ఏర్పాటు చేసి కొనుగోలు వేగవంతం చేస్తే ధాన్యం కొనుగోలు పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు రైతులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి ఎగుమతి కోసం లారీలను పెంచాలని రైతులు కోరుతున్నారు.

మ్యాచర్ రాలేదని ధాన్యం కొనుగోలు చేయలేదు :

జన్ను సుమ మహిళ రైతు



నాకున్న నాలుగున్నర ఎకరాలలో వరి సాగు చేసి కోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి వారం రోజుల క్రితం తరలించాము. మ్యాచర్ రాలేదని ఇంతవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. ఎండకు అరబోసుడు.. వర్షానికి దగ్గరపోసి రాశి చేస్తున్నాం. వర్షం పడడంతో భూమి నిమ్ము వస్తున్నది.. దాని కారణం వల్ల ధాన్యం మ్యాచర్‌రావడం లేదు... అధికారులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు చేసుకోవాలి.

ధాన్యం కాంటవేశారు లారీలు రాలేదు : సంపత్ రావు, రైతు



మ్యాచర్ కోసం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో ఆరబోశాము. 11 రోజులు పూర్తి అయింది. మ్యాచర్ రావడంతో బస్తాలు నింపి కాంట వేసుకున్నారు. చివరికి లారీ రాకపోవడంతో కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం నింపిన బస్తాలు ఆగిపోయాయి. ధాన్యం ఎగుమతి చేసే వరకు రైతులపై బాధ్యత ఉన్నందున బస్తాలపైపట్టాలు కప్పి కాపాడుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. అధికారులు స్పందించి లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని ఎగుమతి చేసుకోవాలి.

ఎంజీఎం సూపరింటెండెంట్‌కు షోకాజ్ నోటీసు

నవతెలంగాణ-వరంగల్

ఎంజీఎం హాస్పిటల్‌లో మంగళవారం 3 గంటల పాటు కరెంట్ లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారనే విషయం తెలుసుకొని బుధవారం ఎంజీఎంకు వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య ఆరాతీశారు. వెంటనే ఎంజీఎం హాస్పిటల్ పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్‌కు షోకాజ్ నోటీసు కలెక్టర్ జారీ చేశారు. ఒక్కసారిగా సంబంధిత అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-రాయపర్తి

కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి పట్టు కొమ్మలని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఇల్లంద వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, మండల ముఖ్య నాయకులు ముద్రబోయిన వెంకన్న ప్రమాదవశాత్తు గాయపడగా బుధవారం ఎమ్మెల్యే తిర్మలాయపల్లి గ్రామంలోని ఆయన నివాసానికివెళ్లి బాగోగులు తెలుసుకొని పరామర్శించారు. తదుపరి జయరాంతండాకు చెందిన గుగులోత్ మారోని, పానిస్ తండాకు చెందిన భూక్య సుమలత ఇటీవల అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆమెతో పాటు తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎండి మహమూద్, మండల మైనార్టీసెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, గ్రామ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మరు : ఎర్రబెల్లి



నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ మోసపూరిత మాటలు ప్రజలు ఇక నమ్మే స్థితిలో లేరని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రు ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయ న మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత మాటలువిని ఇప్పటికే ప్రజలు మోసపోయారని, రానున్న గ్రాడ్యుయేట్ ఎలక్షన్ లో అందరూ గ్రాడ్యుయేట్స్ కూడా ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమ స్యలపై ప్రశ్నించేతత్వం కలిగిన రాకేష్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్ర శ్నించే గొంతుకను శాసనమండలికి పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మీద ఉందన్నారు. ఈ సమావేశంలో రసమయి బాలకిషన్, చల్మెడ లక్ష్మీనరసింహరావు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పట్టభద్రులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : రాష్ట్రంలో బ్లాక్‌మెయిల్ రాజకీయాలను విద్యావంతులు తరిమికొట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలనునమ్మి మోసపోయారని ఇప్పటికైనా విద్యావంతులు కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధిచెప్పాలని కోరారు. స్వరాష్ట్రాన్ని సాధించిన పార్టీతోనే నిరుద్యోగ సమస్య నెరవేరుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వేషాలు మూడునాళ్ల ముచ్చటగానే కనుమరుగవుతుందన్నారు. రాష్ట్రంలో బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తేరపడాలి అంటే కాంగ్రెస్ పార్టీ ఓడిపోవాలని వివరించారు. ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహరావు, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు నరసింహనాయక్, ఎండీ నయీమ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్‌లో నూతనంగా నిర్మిస్తున్న భక్త అంజనేయ స్వామి గుడి నిర్మాణం కోసం కానిగంటి కొమురయ్య (కుమారస్వామి) రూ. 25,016లు, కానిగంటి తిరుపతి రూ.10,116లు ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, హనుమాన్ మాలదారులు ధంశెట్టి నరసింగం, గూడ నరేందర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.మండలం లోని చింత నెక్కొండలో గటిక మహేష్, వంగ సాయిలు, గురు బ్రహ్మాచార్యులు, తూర్పాటి నాగరాజు, కోల సంపత్, వెంకన్న, నీలం అశోక్, రాంబాబులు హనుమాన్ పడిపూజ ఘనంగా నిర్వహించారు.

కేయూ ఇంచార్జీ వైస్ ఛాన్స్‌లర్‌ను కలిసిన అకుట్ ప్రతినిధులు

- ఏఆర్.అశోక్ బాబును తొలగించాలని డిమాండ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ వాకాటికరుణను బుధవారం హైద్రాబాద్ సెక్రటేరియట్‌లో అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్శిటీ టీచర్స్ బాధ్యులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వాకాటి కరుణ కేయూలో వున్న సమస్యల గురుంచి ఆకుట్ సభ్యులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆకుట్ సభ్యులు మాట్లాడుతూ ఒక మంచి అకాడమీష్ియన్ కేయూకు వీసీగా రాకపోవడం వల్లనే కేయూలో అనేక సమస్యలు తలెత్తాయన్నారు. ముఖ్యంగా కేయూ భూములను కబ్జా చేసిన వారిని అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పెట్టుకొని రిటైర్డ్ అయిన రిజిస్ట్రార్‌ను యూనివర్సిటీ చట్టానికి విరుద్ధంగా నియామకం చేసుకొని మాజీ వీసీ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విజిలెన్స్ విచారణకు అదేశించాక వీసీ లాడ్జి నుండి ఫైళ్లు మాయం చేశారని వాకాటి కరుణతో వివరించామని తెలిపారు. విజిలెన్స్ విచారణలో వున్న అంశాలపై కొందరు టీచర్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు మిగితా కొందరు టీచర్లను తప్పు దోవ పట్టిస్తున్నారని అన్నారు. ఇటీవల అక్రమంగా నియమించిన పాలన పదవులను, టీచర్ల బదిలీలను రద్దుచేయాలని, మంచి అకాడేమిక్ వాతావరణం కేయూలో నెలకొల్పడానికి ఆకుట్ సహకరిస్తుందని చెప్పామన్నారు. ల్యాండ్ కమిటీ నుండి తొలగింపబడి భూకబ్జా దారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబును ఆ స్థానం నుండి తొలగించాలని తెలిపామని చెప్పారు.అకాడమిక్ విషయాలలో వున్న సమస్యలను తీర్చడానికి సిద్దంగా ఉన్నానని ఈ సమస్యలన్నింటినీ ప్రాధాన్యతక్రమంలో అకుట్ ద్వారా తెలియ చేస్తే అన్నింటినీ పరిష్కరిస్తానని తెలిపారని అన్నారు.

ఇంచార్జి వైస్ చాన్స్ లర్ వాకాటి కరుణను కలిసిన వారిలో ఆకుట్ అధ్యక్షులు ప్రొఫెసర్ టీ.శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ డాక్టర్ మామిడాల ఇస్తారి, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ జీ.బ్రహ్మేశ్వరి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కే.కిషోర్ కుమార్, ఈసీ మెంబర్లు డాక్టర్ డీ.రమేష్, డాక్టర్ ఎస్.సుదర్శన్ తదితరలున్నారు.

అదుపుతప్పి ధాన్యం లారీ బోల్తా



నవతెలంగాణ-దామెర

అదుపుతప్పి లారీబోల్తా పడిన సంఘటన దామెర మండలంలోని జాతీయ రహదారిపై జరిగినది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దామెర మండలంలోని 163 జాతీయ రహదారిపై ఓగ్లాపూర్ ఎస్సీఐటి వద్ద భువనగిరి నుండి వరి ధాన్యంలోడుతో దుర్గంపేట ఎస్ఎస్ఆర్ వద్ద గల మణికంఠ బాయిల్డ్ రైస్ మిల్లుకు వెళ్లాల్సిన లారీ అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో ధాన్యపు బస్తాలు పగిలి రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. ఈప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగక పోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

బొల్లోనిపల్లిలో పోలీసు జాగృతి కళా ప్రదర్శన

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని బోలోనిపల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత చదువు, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల్యవివాహాలు, బాల కార్మికులు తో పాటు గుట్కా, గంజాయి వల్ల యువకుల జీవితాలు నాశనం చేసుకోవడం వృద్దాప్యంలో తల్లిదండ్రులను చూసుకోవడం విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్ఐ సాయిబా బు, కళాబృందం ఇంచార్జ్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు విలియం, వెంకటేశ్వ ర్లు, రత్నయ్య శ్రీనివాస్, విక్రమ్ రాజు నారాయణ చిరంజీవి పాల్గొన్నారు.

కళాశాల స్థలం ఆక్రమణపై విచారణ జరిపించాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ దురాక్రమణ పై న్యాయ విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాష బోయిన సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సీపతి వినయ్ అధ్యక్షతన జరిగిన మండల సమితి సమావేశానికి భాషాబోయిన సంతోష్ హాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఉన్న గ్రౌండ్ భూమిని కొంతమంది వ్యక్తులు తమ వ్యక్తిగత స్వార్థంకోసం కబ్జా చేశారని,దీనివల్ల కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఆటంకంగా మారిందని మండిపడ్డారు. దీనిలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చి నట్టు కనబడుతుందని,దీనిపై ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి, తగు న్యాయ విచారణ చేసి జూనియర్ కళాశాల భూమిని రికవరీ అయ్యే విధంగా చర్యలు తీసుకోని ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని అన్నారు. భూ మిని కబ్జా చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలలను పటిష్ఠం చేసి ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ,మండల నాయకులు వంశీ,చందు,రాజు,శేఖర్ అనిల్,సునీల్,మహేష్,అర్జున్ శ్రీను,చందు, సన్నీ అంజిలతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాల అందజేత

నవతెలంగాణ-గీసుకొండ

వరంగల్ మహానగర పరిధిలోని 16 డివిజన్ ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల క్రితం ఏర్పాటు చేసిన అపోలో ఫార్మసి జాబ్ మేళాలో ఎంపికైన వారికి కేయూ దూరవిద్య కోఆర్డినేటర్ కొక్కొండ శ్రీకాంత్, అపోలో ఫార్మసి హెచ్ఆర్ రఘుపతిలు నియామక పత్రాలు అందజేశారు.

ఉపాధి వేతనాలు అందక కూలీల ఇబ్బందులు

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామాల్లో ఉపాధి పెంచి కూలీలకు చేయూత నిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారు చేసిన పనికి డబ్బులు రాక చాలా మంది పోస్ట్ ఆఫీస్ ల చుట్టూ తిరుగుతున్నారు. పోస్టాఫీస్ అకౌం ట్లో ఒకవేళ డబ్బులు పడిన కూడా వాళ్ళు ఇవ్వట్లేదనీ కూలీలు ఆవేదన చెందుతున్నారు. కనీసం అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని అంటున్నారు. నెలల తరబడి డబ్బుల కొరకు పోస్టాఫీస్ చుట్టూ తిరగడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా పట్టించుకోకపోవడం తో అసలు ఇస్తారా లేదా కూడా తెలియట్లేదని, పని చేసిన వారు తిరగలేక దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు.

ఈ క్రమం ఏపిఓ సుశీల్ కుమార్‌ను 'నవతెలంగాణ' వివరణ కోరగా ఉపాధి హామీ పథకం లో పనిచేసిన కూలీలకు గత రెండు సంవత్సరాల నుండి ఆధార్‌ద్వారా బ్యాంక్‌లో వారి ఖాతాల్లో పోస్టల్‌లో కూడా డబ్బులు పడుతున్న ట్లు చెప్పారు. ఒకవేళ పోస్టల్ అకౌంట్‌లు యాక్టివ్‌గా లేకుంటే డబ్బులు ఆలస్యం అవుతాయన్నారు. మండలం లో మొత్తం 128 పైగా ఇన్ యాక్టివ్ లు వున్నట్లు తెలిపారు. ప్రధానంగా మండలంలోని తుర్కాల సోమారం గ్రా మంలోనే 24 వున్నాయని చెప్పారు. ఈ విషయం పై పోస్టల్ సూపరిండెంట్ దష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు.

జీలుగ విత్తనాలు పంపిణీకి సిద్ధం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో వానాకాలం 2024 - 25 సీజన్ కు సబ్సిడీపై పంపిణీకి జీలుగ విత్తనాలు సిద్ధంగా ఉన్నట్లు ఏఈఓ రజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పచ్చిరొట్టె ఎరువుల కింద జీలగ విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లతో సంప్రదించాలని తెలిపారు. బస్తాకు 1,116 చెల్లించాలని, ఆసక్తి గల రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ తెలిపారు.

24న మెగా ఇంటలెక్చువల్ మీట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఓరుగల్లు సిటిజెన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 24న సాయంత్రం 6 గంటలకు హంటర్ రోడ్‌లోని డి కన్వెన్షన్ హాల్ లో మెగా ఇంటలెక్చువల్ మీట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఓరుగల్లు సిటిజన్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ సమ్మిరెడ్డి తెలిపారు. బుధవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మిరెడ్డి మాట్లాడుతూ విద్యావంతులైన పట్టాభద్రుల ఎన్నికల్లో ప్రతిసారి ఓటింగ్ శాతం తగ్గుతుందని దానిని మెరుగుపరిచేందుకు ఓటింగ్‌పై పట్టబదులకు అవగాహన కల్పించడంతో పాటు సరైన అభ్యర్థిని ఎన్నుకోడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. మెగా ఇంటలెక్చువల్ మీట్ లో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ ఏవిఎస్.రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు లు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ నాగరాజు, రావుల రమేష్ రెడ్డి, అశోక్ రావు, రమేష్, డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, పూర్ణ చందర్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు నెలాఖరులోపు పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-ఆత్మకూరు

ధాన్యం కొనుగోళ్లను ఈ నెలాఖరులోపు పూర్తి చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని నీరుకుళ్ళలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ వర్షాలు సమీపిస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో పాటు స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి ధాన్యం కొనుగోలు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వసంత లక్ష్మి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీవవైవిధ్యాన్ని కాపాడుకుందాం ...ప్రణాళికలో భాగస్వాములమవుదాం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో తెలంగాణ జీవ వైవిధ్య మండలి, పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, జనవిజ్ఞాన వేదిక, వన సేవా సొసైటీ, హరిత స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జీవవైవిధ్య పరిరక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షులు కాజీపేట పురుషోత్తం వ్యవహరించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్‌తెలంగాణ, జలసాధన సమితి వ్యవస్థాపకులు దుశర్ల సత్యనారాయణ మాట్లాడుతూ మన భూగ్రహంపైన మాత్రమే ఉన్న అద్భుత జీవవైవిధ్యాన్ని మనమే కాపాడి రాబోయే మన వారసత్వానికి అందించాల్సిన గురుతర బాధ్యత మనందరి పైన ఉందన్నారు.

ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ మహానగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీవాఖడే మాట్లాడుతు జీవవైవిధ్యమే మానవ మనుగడకు ఆధారం ఈ వైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజ బాధ్యత అన్నారు. విజిలెన్స్ డిఎఫ్ఓ అధికారి నాగభూషణం మాట్లాడుతు మానవ మనుగడకు పర్యావరణమే ప్రాణాధారం అన్నారు.

ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మొక్కల ప్రదర్శన- విక్రయం, ప్రకతి మిత్ర, సేంద్రియ సాగు, పండ్లు సిరి ధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శన విక్రయమేళా, ఈ వెహికల్స్ స్టాల్‌లను ఏర్పాటు చేశారు. విశ్రాంత ఆచార్యులు లక్ష్మారెడ్డి, వాత్సవయ యస్. రాజు, పుల్లూరు సుధాకర్ వివిధ పర్యావరణ అంశాలపై జీవ వైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యులకు,పింగిలి కళాశాల విద్యార్థినులకు ,హరిత సంస్థల బాధ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సైబర్ క్రైమ్ విజయ్‌కుమార్, డిఆర్ఓ వైవి.గణేష్, కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ సుభాష్, అడిషనల్ కమిషనర్ అనిసూర్ రషీద్ అహ్మద్, మున్సిపల్ ఉద్యానవన అధికారి బి.రమేష్, జీవ వైవిధ్య మండలి జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మి , శ్రవణ్ కుమార్. జెవివి ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, డాక్టర్ రాములు, బైల్స్ సంస్థ శ్యాంసుందర్ శర్మ రాజకుమార్,నాగేశ్వరరావు, రవిబాబు,సుధాకర్ స్వామి, శ్రీనివాస్, శాంతారామ్, దామోదర్, నరేష్, మండల పరశురాములు, అనితారెడ్డి, విశ్రాంతశాఖ అటవీ అధికారులు దేవాచారి, విజయ కుమార్, ప్రకాష్ ,సారయ్య పెండ్లి ఉపేందర్ రెడ్డి, పొన్నాల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు : ట్రాఫిక్ ఏసీపీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధ వారం సిపి కార్యాలయం ముందు అధిక శబ్దం చేసే ద్విచక్రవా హన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్దిరోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనీఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 261కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 73 కాగా కాజీపేట 88, వరంగల్ 100 వున్నాయి.

అనంతరం ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించు కోవాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోవడంతోపాటు ఆ వాహనదారులకు ఆర్టీఏ ద్వారా 3 నెలలు లైసెన్సు రద్దు చేయడం అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది అలాగే తమ మెకానిక్‌లు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దన్నారు.

ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని. ఏసిపి తెలియజేసారు. ఈ కార్యక్రమములో ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్,హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు , శ్రీధర్ , షకూర్, నాగబాబుతో పాటు ట్రాఫిక్ ఎస్ఐలు పూర్ణ చంద్రారెడ్డి, యుగంధర్ ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతును గెలిపించాలి





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్, ఖమ్మం నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు ఏనుగుల రాకేష్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని బీఆర్ఎస్ 30వ డివిజన్ ఇంచార్జి, బాలసముద్రం అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షు లు, జిల్లా అపార్ట్‌మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి అన్నారు. బుధవారం స్క్వేర్ అపార్ట్‌మెంట్ 30వ డివిజన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుడు, మేధావి బిట్స్‌పిలానీలో చదివి అమెరికాలో ఉద్యోగం వదులుకొని ప్రజలకు సేవచేయాలనే ఉద్యేశం తో రాజకీయాలలో అడుగుపెట్టిన ఏనుగుల రాకేష్ రెడ్డి కెసిఆర్ ఎమ్మెల్సీగా అవకాశం కలిపించిన్నారు. మచ్చలేని అవి నీ తి ఆరోపణలులేని రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో మేధావులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్స్ అయిన మీరు మొదటి ప్రాధాన్యత ఓటు రాకేష్ రెడ్డి వేసి గెలిపించాలాని కోరారు. ఈ కార్యక్రమంలో అపార్మెంట్ సెక్రటరీ వాసికర్ల సత్యనారాయణ, కోశాధికారి అంబటి శ్రీనివాస్, గుర్రాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అపార్మెంట్ జాయింట్ సెక్రటరీ కొమురవెల్లి శ్రీనివాస్, మారుకాల దామోదర్‌రెడ్డి, తుమ్మ సంజీవరెడ్డి, ప్రసాద్,రఘూతం రెడ్డి, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీవోస్‌కాలనీ : త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే గెలుపు అని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ సమాజం, మేధావులు ఆలోచించి ఓటు వేయాలని,చట్టసభల్లో నిజాయితీతో కూడిన తెలంగాణ గళం వినిపించాలంటేఒక రైతు బిడ్డ, విద్యాధికుడైన ఏనుగుల రాకేశ్‌రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటువేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో భాగంగా హనుమకొం డలోని వారి నివాసంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో జెడ్పి చైర్మన్,ఎంపీ అభ్యర్థి మారేపెల్లి సుధీర్ కుమార్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు బిఆర్ఎస్ అభ్యర్థికి వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న 15 వేల పట్టభద్రులను బిఆర్ఎస్ శ్రేణులు ప్రత్యక్షంగా కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి,సంక్షేమాన్ని గమనించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ బోగస్ హామీలను, మోసాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ప్రతి క్లస్టర్‌లో గ్రామాల్లో ఉన్న వారిని బాధ్యులను చేస్తూ ఇంచార్జిలను నియమించాలన్నారు.

ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి : కపిలవాయి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్, ఖమ్మం, నల్గొండ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ కపిలవాయి దిలీప్ కుమార్ కోరారు. బుధవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దిలీప్ కుమార్ మాట్లాడారు. ప్రతి పక్షాలు మల్లన్నపై నిరాధారమైన అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. తీన్మార్ మల్లన్నఎవరిని బ్లాక్ మెయిల్ చేయలేదన్నారు. ఎవరినైనా బ్లాక్ మెయిల్ చేసినట్లు నిరూపిస్తే పోటీ నుంచి తప్పుకుంటానని మల్లన్న సవాల్ విసిరితే ఒక్కరు కూడా ముందుకు రాలేదన్నారు. ప్రజల సమస్యలపై నిత్యం పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించి చట్టసభలకు పంపిస్తే ప్రజల, గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతాడన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు కత్తి వెంకటస్వామి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సంగెం/గీసుగొండ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించి శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచాలని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్ ఒడితల ప్రణవ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్‌లో, గీసుగొండ మండలంలోని మరియాపురం నక్షత్ర ఫంక్షన్ హాల్‌లో వేరేవేరుగా ఆదేశాలతో మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్‌ల అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి, 17వ డివిజన్ అధ్యక్షులు పసునూరి సాల్మన్, నాయకులు జనగాం రమేష్, హరిబాబు, అంజన్ రావు, మెట్టుపల్లి రమేష్, ఆగపాటిరాజు, అచ్చునాగరాజు, ఇండ్ల రవి, అభిలాష్, ఐలయ్య, విలాసాగరం వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి శ్రీనివాస్, సంధ్యారాణి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరియాపురంలో జరిగిన సమావేశంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, టిపిసిసి కోఆర్డినేటర్ గాదె దయాకర్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, చాడ కొమురా రెడ్డి, వీరగోని రాజ్ కుమార్ గోనె మల్లారెడ్డి,దూపాకి సంతోష్, వజ్ర రాజు బూత్ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న తీర్మానం మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుధవారం మండలంలోని చెన్నారావుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింట విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి బొంత శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త సైనికుల పని పనిచేసే మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు జోరు వీరయ్య గౌడ్, కుండే కుమార్ స్వామి, ముత్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డు వడ్లకు రూ.500లు బోనస్ ఇవ్వాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అన్నిరకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య అన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం కేవలం సన్న రకం వడ్లకు మాత్రమే బోనస్ ప్రకటించినదని అదిఎంత మాత్రం సరైనది కాదని, రాష్ట్రంలో రైతులు పండించిన దొడ్డు రకాల వడ్లకూ రూ:500ల బోనసు వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కాజీపేట సమీపంలోని రైతు కళ్ళాలను చుక్కయ్య సందర్శించారు. ఆ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో తన మేనిఫెస్టోలో అన్నిరకాల ధాన్యానికి రూ:500లు బోనస్ ఇస్తామని ఘంటాపదంగా చెప్పారని, తీరా ఎన్నికలయ్యాక కేవలం సన్న వడ్లకే బోనస్ ప్రకటించడానికి తెలంగాణ రైతుసంఘం అన్యాయంగా భావిస్తుందన్నారు. రాష్ట్రంలో సన్న ఓట్లు పండించే వారి కంటే దొడ్డువడ్లు పండించే వారే సుమారు 70శాతం ఉంటారని అన్నారు. దొడ్డువడ్లను పండించే రైతాంగానికి రూ:500ల బోనస్ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అన్నిరకాల వడ్లకు బోనస్ ప్రకటించనట్లయితే హనుమకొండ జిల్లాలోని రైతాంగంతో చర్చించి అన్ని మండలాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని, రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల రైతుసంఘం కార్యదర్శి సంటి రవి, అయినవోలు మండల అధ్యక్షులు మడిగ నాగరాజు, మండల నాయకులు గోపాల్, శ్రీనివాస్, శంకర్ రెడ్డి, మోహన్ రావు రైతులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా మత్స్యగిరి స్వామి కళ్యాణం



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయంలో బుధవారం శ్రీదే వి భూదేవి సమేత శ్రీ మత్స్యగిరిస్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి తన ఇంటి నుంచి పట్టు వస్త్రాలను, తలంబ్రాలను మంగళ వాయిద్యాల మధ్య ఆలయానికి తీసుకురాగా, యాగ్నికులు వీరవల్లి వేణుగోపాలచారి, ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జిల్లా ప్రతాప్ సేనారెడ్డి, కృపాకర్‌రెడ్డి, న్యాయవాది లెక్కల జలంధర్ రెడ్డి, గన్ను వేణుగోపాల్, పన్నాటి ప్రకాష్, మామిడి రాజు, దిడ్డి ప్రభాకర్, బొల్లెపల్లి సదానందం, రాంగోపాల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయానికి రథం బహుకరణ

శాయంపేటకు చెందిన జిన్నా కృపాకర్‌రెడ్డి రేఖ దంపతులు శ్రీమత్స్యగిరి స్వామి ఆలయానికి రూ.1లక్ష వ్యయంతో రూపొందించిన రథాన్ని బుధవారం బహుకరించగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతికి అందజేశారు. ఆలయానికి రథాన్ని బహుకరించిన కృపాకర్ రెడ్డి దంపతులను గ్రామస్తులు అభినందించారు.

మత్స్య విభాగం జిల్లా చైర్మన్ సారంగపాణి



నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీ మత్స్య విభాగం వరంగల్ జిల్లా చైర్మన్‌గా వర్ధన్నపేట పట్ట ణానికి చెందిన గుడిబోయిన సారంగ పాణి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం వర్దన్నపేట ఎ మ్మెల్యే కేఆర్.నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సారంగపాణి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ మత్స్య విభాగం జిల్లా చైర్మన్‌గా నియామకం అయిన తనకు సహకారం అందించాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు.

జిల్లా పేరు మార్పు నిర్ణయంపై సీఎంకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



పోరాడి సాధించుకున్న జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని నిర్ణయించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సట్ల బాలరాజ్ గౌడ్, జిల్లా యూత్ గౌడ అధ్యక్షులు నామాల రాజు గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు, బలహీన వర్గాల జనాలకు ప్రతినిధిగా పోరాటం చేసి గోల్కొండ నవాబును ఎదిరించిన ధీరుడని పేర్కొన్నారు. జనగామ జిల్లాకు పోరాట యోధుని పేరు పెట్టేందుకు అహర్నిశలు కృషిచేసిన పాపన్న గౌడ్ వారసులుగా కొనసాగుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ శాసనసభ్యులు, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్ తదితరులకు ఆయనతో పాటు పలువురు గౌడ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈఏపీసెట్ ర్యాంకర్‌కు సన్మానం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండలంలోని శివుని పల్లి గ్రామానికి చెందిన కొంతం వేణుగోపాల్, లలిత కుమారుడు మణితేజ ఇంటర్‌లో 715 మార్కులు పొందారు. కాగా ఈఏపీసెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు సాధించిన సందర్భంగా పలువురు గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్కనపల్లి అంజయ్య, పెసరు సారయ్య, ఉబ్బని మల్లేష్, యంజాల ప్రభాకర్, కొంతం శ్రీనివాస్, మొగుదుంపురం కిషోర్, గోలి రాజశేఖర్, ఐత క్రిష్ణమోహన్, ఎండీ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

భూమిపై మూడు అడుగుల ఎత్తులో ఎల్టీ ఫీజ్ సెక్షన్..!

- స్థానిక రైతుల ఆందోళన - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



మండలంలోని ముత్తారం గ్రామంలో గ్రానైట్ సమీపంలో ప్రధాన రహదారికి ఆనుకొని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ట్రాన్స్ ఫారం నుండి ఇన్ కమింగ్ 11 కెవి లైన్‌కు సంబంధించిన ఎల్టి ఫీజు సెక్షన్ భూమి నుండి మూడుడగుల ఎత్తులోనే అమర్చారు. భూమికి అతి సమీపంలోనే ఉండడంవల్ల పశువులు, చిన్నపిల్లలకు అత్యంత ప్రమాదకరంగా ఉందని స్థానిక, పరిసర ప్రాంతాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా గ్రానైట్‌కు సంబంధించిన యజమాని ట్రాన్స్ ఫారం నుండి దాదాపు 200 అడుగులకు దూరం మట్టి రోడ్డుపై భూమిపైనే కరంట్ సర్వీసు వైర్ తీసుకువెళ్లిన విధానం నెలకొంది. ఇది కూడా జంతువులకు, మనుషులకు ప్రాణహాని తలపెట్టే విధంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. గ్రానైట్‌కు సంబంధిత యజమాని ఆనందును వివరణ కోరగా అట్టి సర్వీస్ వైరు తాను అమర్చ లేదని స్థానికంగా ఉన్న రైతులు తీసుకెళ్లారని తెలిపారు. సర్వీస్ వైరు తీసుకెళ్లిన షెడ్డులో కరెంటు ఎవరు వాడుకుంటున్నారని అడగగా తమ గ్రానైట్‌కు సంబంధించిన వాచ్‌మెన్, వంట సిబ్బంది ఉంటున్నారు అన్నారు. ఒండు విధాలుగా ఉన్న ప్రమాదకర సంఘటనలను అధికారులు వెంటనే గుర్తించి మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి : చిలివేరు గణేష్, ముత్తారం, రైతు



ట్రాన్స్‌ఫారం వద్ద ఉన్న ఎల్‌టి ఫీజు సెక్షన్‌ను తొలగించి పోల్ పైకి అమర్చాలి. రానున్న వర్షాకాలంలో భూమిపై ఎర్త్ సప్లై ద్వారా ప్రాణాపాయం జరిగే అవకాశం ఉంది. నేరుగా ట్రాన్స్ ఫారం నుండి భూమిపై మట్టి రోడ్డు ద్వారా తీసుకెళ్లిన సర్వీస్ వైరును అధికారులు తక్షణమే తొలగించాలి.

ముత్తారం గ్రామంలోని సంబంధిత ట్రాన్స్ ఫారమునకు సంబంధించిన మరమ్మతులు త్వరలోనే పూర్తి చేస్తామని విద్యుత్ ఏఈ రణధీర్ తెలిపారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన కత్తుల మురహరి తల్లి కత్తుల సిద్దమ్మ బుధవారం మృతి చెందగా ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు రమేష్, సీనియర్ నాయకులు దామెర నాగరాజు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితోపాటు యూత్ అధ్యక్షుడు బండ్ల శ్రీకాంత్, కొయ్యడ సుమన్, దామెర నవీన్, పేరబోయిన వినయ్, జగ్గం ఆనంద్ ఉన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎడెల్లి ఆకయ గుండె పోటుతో మృతి చెందగా బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆయన మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు, యూత్ అధ్యక్షుడుతో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని కూనూర్ గ్రామానికి చెందిన పల్లె శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ పని ముగించిన అనంతరం ఎద్దు గడ్డి మేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ నంబర్ ఎస్ఎస్ 62 వద్ద విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందింది. దీని విలువ సుమారు రూ.80000 ఉంటుంది. విషయం తెలిసిన వెంటనే వెటర్నరీ అధికారి డాక్టర్ శ్రీనాథ్, విద్యుత్ జేఎల్ఎం గణేష్ సంఘటన స్థలానికి వచ్చి ఎద్దు చనిపోయినట్లుగా నిర్ధారించారు. అధికారులు తనకు ఆర్థిక సహాయం చేయాలని రైతు కోరుతున్నారు.

విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన నాంచారి మడూరు శివారులో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బంగారి సోమయ్యకు ఉన్న రెండు పాడి గేదెలు రోజువారీగా ఉదయం ఇంటి దగ్గర నుండి మేత కోసం వెళుతున్న క్రమంలో కరెంట్ తీగలు తెగి ఉండడంతో పాడి గేదెలకు విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్‌కు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. బాధితుడు బంగారి సోమయ్య మాట్లాడుతూ విద్యుత్ అధికారులు విద్యుత్ వైర్లను సక్రమంగా ఏర్పాటు చేయకపోవడం వల్లే విద్యుత్ వైర్లు తెగి ఉండడంతో మేత కోసం వెళ్తున్న గేదెలు మృతి చెందాయని వాపోయారు. ఈ గేదెల విలువ సుమారు రూ.2 లక్షల పైగా ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

సులబ్ కాంప్లెక్స్‌కు నోచుకోని...

స్థలాన్ని గుర్తించినా నిర్మాణం చేపట్టని నేతలు

మేజర్ గ్రామపంచాయతీ..!

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రం గత 73 సంవత్సరాల నుండి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదనడానికి ఒకే ఒక్క నిదర్శనం సులబ్ కాంప్లెక్స్. ప్రతి ఆదివారం జరుగుతున్న సంతలో ఆడపడుచులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఒక్క సులబ్ కాంప్లెక్స్ నెలకొల్పడంలో విఫలమయ్యారని చెప్పుకోవచ్చు. ఎన్నికల సమయంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు నేనంటే నేను ముందుండి సులాబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసే బాధ్యత మాది అని గొప్పలు చెప్పుకొని ఓట్లు దండుకొని గెలిచారు. గెలుపొందిన ప్రజాప్రతినిధులు వారి వ్యక్తిగత స్వలాభం కోసమే ఇక్కడి ప్రజలకు హామీ ఇచ్చినట్లు అర్థమవుతుంది. ఇప్పటికైనా మండల కేంద్రంలో సులబ్ కాంప్లెక్స్ గతంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో జీవనోపాధి కొరకు నెలకొల్పుకున్న షెడ్డు సైతం తొలగించి ఆ కుటుంబాన్ని రోడ్డున పాలు చేసి ఆప్రాంతంలో సులాభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడంతో ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని చెప్పి నెలకొల్పకపోవడంతో నేతల వైఫల్యం ఎంత ఉందో చూడవచ్చు.

సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు గుర్తించిన ప్రాంతం....

మండల కేంద్రంలో సులాబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి ఆదివారం సంత ఉండడంతో సంతకు కూరగాయలు అమ్ముకునే మహిళల ఇబ్బందులు వర్ణనాతీతం. గతంలో ఈ ప్రాంతాన్ని గుర్తించి ఇక్కడ ఉన్న షెడ్డును తొలగించి ఇప్పటి వరకు సులబ్ కాంప్లెక్స్ నెలకొల్పకపోవడం నాయకుల వైఫల్యం స్పష్టంగా కనబడుతుంది. ముడుపులు అందడంతో అటువైపు కన్నెత్తి చూడకుండా పంచాయతీ అధికారులు చోద్యం చూస్తున్నారని అక్కడ ఉన్న వ్యాపారస్తులు అంటున్నారు. అక్కడ ఉన్న పాత యజమాని అందుబాటులో లేకపోవడంతో చరవాణిలో సంప్రదించగా అక్కడ సులబ్ కాంప్లెక్స్ నిర్మించకపోతే ఆ ప్రాంతంలో నేనే తన



షెడ్డును పునర్ నిర్మించుకుంటానని ప్రస్తుతం నేను హైదరాబాదులో ఉన్నానని ఆమె తెలిపింది.

తొలగించిన షెడ్డు స్థలంలో నూతనంగా రెండు షెడ్ల నిర్మాణం...

గతంలో సులబ్ కాంప్లెక్స్ నెలకొల్పుదామని అక్కడ ఉన్న షెడ్డును తొలగించి కాలయాపన చేసి ఇప్పుడు నూతనంగా అదే స్థలంలో అప్పుడు తీర్మానం చేసిన నాయకుల అండదండలతో రెండు షెడ్లను నిర్మిస్తున్నారు. ఇదేంటని అక్కడ ఉన్న వారందరినీ అడగగా మాకు ఏమీ తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

షెడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వలేదు : ఈవో అనిల్ రాజ్

గతంలో అక్కడ ఉన్న షెడ్డును తొలగించి సులబ్ కాంప్లెక్స్ కొరకు ప్రతిపాదనలు చేసినట్లు అలాగే ఇప్పుడు నెలకొల్పుతున్న షెడ్లకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఈవో అనిల్ రాజ్ అన్నారు. ఎవరైనా షెడ్ల నిర్మాణం చేపడితే షెడ్లను తొలగించాల్సి వస్తుందని తెలిపారు.

సప్లమెంటరీ పరీక్షలు విద్యార్థులకు వరం : డిఐఈఓ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రేపటి నుండి జూన్ 1 వరకు నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు విద్యార్థులకు వరం లాంటివని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆంజనేయరాజు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని జిల్లా ఇంటర్ విద్యా శాఖ అధికారి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రేపటి నుండి నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 2,384 మంది హాజరవుతుండగా జనరల్ 1,879 మంది, ఒకేషనల్ కోర్సు క్రింద 505 మంది ఉన్నట్లు తెలిపారు. వీరికి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు 1,606 మంది హాజరవుతుండగా జనరల్ 1,230మంది, వృత్తి విద్య కోర్సుల కింద 376 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో 11 కేంద్రాలలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జరగనున్నాయన్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీలలో 6 పరీక్ష కేంద్రాలు, సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో 3 పరీక్ష కేంద్రాలు, ప్రైవేటు జూనియర్ కళాశాలలో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే ప్రాక్టికల్స్ జూన్ 4 నుండి 8 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12



గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు 11 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 11 మంది డిపార్మెంట్ అధికారులు, ఇద్దరు అడిషనల్ చీఫ్ సూపర్డెంట్‌లు, ఒక కస్టోడియన్, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీం మరొకటి సిట్టింగ్ స్క్వాడ్ టీం నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో సెల్ ఫోన్స్ ఎలక్ట్రికల్ గాడ్జెట్స్‌కు అనుమతి లేదన్నారు.సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలు నిర్వహణ సమయంలో వైద్య శిబిరం ఏర్పాటుతోపాటు తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించామన్నారు.

తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి : సీపీఎం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



చిల్పూర్ మండల తహసీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో అయన విలేకరులతో మాట్లాడుతూ చిల్పూర్ మండల కేంద్రానికి చెందిన బోళ్ళ రాజ్ కుమార్ భార్య పేరిట ఉన్న వ్యవసాయ భూమిని ఎలాంటి ఆధారిత పత్రాలు లేకుండానే, ఆభూమి పేరిట బ్యాంకులో ఋణం ఉన్నప్పటికీ, పాసు పుస్తకం లేకుండానే, చిల్పూర్ మండల రెవెన్యూ అధికారులు మరో వ్యక్తిపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని, తక్షణమే తిరిగి రద్దు చేయాలని బాధిత కుటుంబ సభ్యులు రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తహశీల్ కార్యాలయంలో ఒక్కో అధికారి ఒక్కో దళారిని పెట్టుకుని, అమాయక ప్రజలను మభ్యపెట్టి వచ్చిన కాడికి దండుకుంటున్నారని ఆరోపించారు. ఏలాంటి నిబంధనలు పాటించని అధికారులపై ఉన్నతాధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. తక్షణమే కలెక్టర్, ఆర్డీఓ, సంబధిత అధికారులు స్పందించి సదరు తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలను అధిక సంఖ్యలో సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



సీపీఎం శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు (సీపీఎం) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 31, జూన్ 1న నిర్వహించబోయే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. బుధవారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఆపార్టీ మండల కమిటీ సమావేశం గ్రామశాఖ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు హాజరై మాట్లాడారు. పార్టీ సభ్యుల చైతన్యం, ప్రజా సమస్యల పరిష్కారానికై స్టేషన్‌ఘనపూర్ డివిజన్ కేంద్రంలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను, మండల కమిటీ సభ్యులకు, శాఖ కార్యదర్శిలకు, ప్రజా సంఘాల బాధ్యులకు పార్టీ ముఖ్య కేడర్‌కు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సమాజంలో ఉన్న దోపిడీని తరిమికొట్టాలంటే కమ్యూనిస్టులు బలపడాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో సమాజమంతా కార్పొరేట్ చేతుల్లో ఉందని, కార్పొరేట్ చేతుల్లోకి వెళ్తే ధనికులు ధనికులుగానే పేదలు పేదలు గానే మిగులుతారని, ఈ వ్యత్యాసం పోవాలంటే ఈ దేశంలో కమ్యూనిజం పాలన రావాలని, అందుకనుగుణంగా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, పార్టీ సానుభూతి పరులు కృషి చేయాలన్నారు. ఈ సమాజం, దేశం కోసం పాటుపడే కమ్యూనిస్టులను అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్, మండల కమిటీ సభ్యులు గట్ల మల్లారెడ్డి, దైద రాములమ్మ, కుర్ర ఉప్పలయ్య, పొలాసు పరమేష్, ఈదునూరి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి : కాంగ్రెస్





నవతెలంగాణ-తరిగొప్పుల

ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వగల బోయిన యాదగిరి గౌడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామలలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. అక్కరాజుపల్లిలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ప్రచారంలో మండలాధ్యక్షుడు పాల్గొన్నారు. గ్రామంలో పట్టభద్రులు తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరన్న, ఐలయ్య, యాదగిరి, వెంకటస్వామి, రాజన్న, ఆనందం, శ్రీనివాస్ గౌడ్, బుచ్చయ్య పరమేశ్వర్ గౌడ్, రమేష్, కృష్ణ, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం మండలంలోని రంగాపురం గ్రామంలో పట్టభద్రులను ఓటు అడిగారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ మాట్లాడుతూ పట్టభద్రులంతా రెండవ గుర్తుపై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మల్లన్నను గెలిపించి పాలకుర్తి నియోజకవర్గం సత్తా చాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



జనగామ కలెక్టరరేట్ : పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చట్టసభకు పంపితే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని లింగాలగణపురం జెడ్పీటీసీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాల పేరుతో బీఆర్ఎస్ నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. పట్టభద్రుల ఉద్యోగులు, నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సీనియర్ జర్నలిస్టు తీన్మార్ మల్లన్న గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

లింగాలఘనపురం : స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరీ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కొరకై ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా లింగాలఘనపూర్ మండల నేతలతో కలిసి జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

30, 31న సీపీఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు

- సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి

నవతెలంగాణ-జనగామ

నేటి అస్తవ్యస్త రాజకీయ పరిస్థితుల్లో ఈ నెల 30, 31న జఫర్‌ఘడ్ మండల కేంద్రంలో సీపీఐ పార్టీ జిల్లా స్థాయి నాయకత్వానికి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు సిహెచ్.రాజారెడ్డి తెలిపారు. బుధవారం సీపీఐ పార్టీ జనగామ జిల్లా కార్యాలయం గబ్బెట గోపాల్ రెడ్డి భవన్లో కామ్రేడ్ జువారి రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ నేడు అధికారంలో ఉన్న బిజెపి దేశంలో మత రాజకీయాలను రెచ్చగొడుతుందన్నారు. మరోవైపు దేశ సంపద కార్మిక, రైతుల సొత్తును, తన అనుకూల వ్యక్తులైన కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ, పెట్టుబడిదారులు శాసించే విధంగా, రాజకీయాలను వ్యాపారంగా మార్చిందన్నారు. పేదవాడికి రాజ్యాధికారం లేకుండా చేసే నికృష్ట రాజకీయ పరిస్థితులను దేశ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అందుకుగాను సీపీఐ పార్టీ సూచించిన ధమాషా ఎన్నికల విధానంతో చట్టసభల్లోకి అన్ని వర్గాలప్రజలు తరఫున మా



ట్లాడే నాయకులు పోవడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. దీనిపై దేశంలో సుదీర్ఘ చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు.ఇలాంటి రాజకీయ పరిస్థితుల్లో సిపిఐ పార్టీ నాయకత్వానికి కార్యకర్తలకు, ప్రజలకు ఉపయోగపడే స్పష్టమైన రాజకీయాల అవగాహన కల్పించడానికి, రాజ్యాంగ పరిరక్షణ, దేశ సమైక్యత, మతసామరస్యం, దేశ సంపద ప్రజలందరి బాగు కోసం ఉపయోగపడే విధంగా, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను చైతన్య పరచడం కోసం ఈ నెల 30 31వ తేదీల్లో జఫర్‌ఘడ్ మండల కేంద్రంలో పార్టీ జనగామ జిల్లా స్థాయి, శాఖ, మండల, జిల్లా నాయకత్వానికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పట్టభద్రులు రాకేష్ రెడ్డికి పట్టం కట్టాలి

- మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, రవి శంకర్, మాజీ మంత్రి దయాకర్ రావు





నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి పట్టం కట్టాలని మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, రవి శంకర్ అన్నారు. బుధవారం చిల్పూర్ మండలం వెంకటేశ్వర పల్లిలో మాజీ సర్పంచ్ తోకల దివాకర్ రెడ్డి నివాసంలో జిల్లా యూత్ నాయకులు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యానికి తోడు రైతుబంధు, రైతు బీమా అమలులో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. కారు గుర్తుపై గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరినందున ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏనుగుల రాకేష్ రెడ్డి గుర్తుపై ఓటేసి, కాంగ్రెస్‌కు వాతపెట్టి, పట్టభద్రుల తలరాతను మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, జిల్లా నాయకులు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్, దివాకర్ రెడ్డి, లోడెం రవీందర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రమేష్ నాయక్, దామెర రవి, తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, సుంకరి రవిశంకర్ పేర్కొన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బుధవారం మండలకేంద్రంలో మండలానికి సంబందించిన గ్రాడ్యుయేట్స్ ఇన్చార్జిలతో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని, ప్రశ్నించే గొంతుకను చట్టసభకి పంపాలని ఓటర్లకు అర్థమయ్యే రీతిలో వివరించాల్సిన బాధ్యత బూత్ ఇన్చార్జిల మీదే ఉందన్నారు. జఫర్‌ఘడ్ మండలంలో రెండు బూతులు 1,512 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. బూత్ ఇన్చార్జిలు కష్టపడి పనిచేస్తే మొత్తానికి మొత్తం బీఆర్ఎస్ అభ్యర్థికి ఓట్లు పడే అవకాశం ఉంది. నూతనంగా ఓటు హక్కు వచ్చిన వారికి అర్థమయ్యే విధంగా వారికి ఓటు వేసే విధానాన్ని వివరించాల్సిన బాధ్యత బూత్ ఇన్చార్జిలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పసునూరి మహేందర్ రెడ్డి, మాజీ రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, మాజిక్ డైరెక్టర్లు తాటికాయల వరుణ్, పెంతల రాజ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు గోలి కవిత, రాధిక, గ్రామాధ్యక్షుడు సింగారపు శ్రీధర్, గుడ్డేటి స్వామి, మాజీ వార్డ్ మెంబర్ మాత్రాశి రమేష్ బాబు, కోత్వాల కుమారస్వామి, గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డిని గెలిపించాలి : మాజీమంత్రి ఎర్రబెల్లి

కొడకండ్ల : పట్టబద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల కాలంలోనే ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆ పార్టీకి సరైన గుణపాఠం చెప్పాలంటే పట్ట పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాము, మండలాధ్యక్షుడు రామోజీ, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమనీయంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని శ్రీ నరసింహ స్వామి జయంతిని పురస్కరించుకుని బండ్లగూడెం గ్రామంలో సయంబుగా వెలిసిన శ్రీ బండగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ నుండి ఊరేగింపుగా బండ్లగూడ గ్రామం నుండి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం వరకు డప్పు చప్పుళ్ళు డోలు వాయిద్యాలు కోలాటం బృందాలు పద్మశాలీలు సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ట్రాక్టర్‌పై మగ్గం ఏర్పాటు చేసి పట్టు వస్త్రాలను నేర్చు



కుంటూ ఊరేగింపుగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ విజయ కుమారస్వామి, విజయ మనోహర్, ఎంపీటీసీ బిక్షపతి, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

డ్రైనేజీలో పూడికతీత పనులు



నవతెలంగాణ-గార్ల

రానున్న వర్షాకాలం సీజన్‌లో విష జ్వరాలు ప్రబలకుండా డ్రైనేజీలలో మురుగునీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ కార్యదర్శి జి.కిషన్ నాయక్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని శివాలయం బజార్‌లో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను బుధవారం దగ్గర ఉండి డ్రెయినేజీలో పూడికతీత పనులు చేయించారు.రానున్న వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడ పడితే అక్కడ డ్రైనేజీలలో, రోడ్ల మీద చెత్తను పడివేయడం వలన దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇంట్లో ఉన్న చెత్తను గ్రామ పంచాయతీల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెత్తకుండిలలో, రోజు చెత్త సేకరణకు వస్తున్న గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టరులలో వేయాలని కోరారు. ప్రతి ఇంటి ముందు మురుగునీటి నిల్వలు లేకుండా చూడాలని ప్రజలను కోరారు. పనులను పరిశీలించిన వారిలో గ్రామ పంచాయతీ సిబ్బంది పి.దాస్ తదితరులు ఉన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీంకు దరఖాస్తు చేసుకోవాలి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరి నాయక్



నవతెలంగాణ-గార్ల

2024-25 విద్య సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం క్రింద 1 నుండి 5వ తరగతిలో కార్పొరేట్ ప్రైవేటు స్కూల్స్‌లలో ప్రవేశాలకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరి నాయక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్సీకులాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు జూన్ 7లోగా, ఎస్టీకులానికి చెందిన విద్యార్థులు జూన్ 6లోగా దరఖాస్తు ఫారంతో పాటు స్టడీ కండక్ట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఆదాయం, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు జత చేయాలని, దరఖాస్తు ఫారం కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులము, షెడ్యూల్డ్ తెగల కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల తల్లి దండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



తీన్మార్ మల్లన్నను గెలిపించండి

- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం తొర్రురు పట్టణంలో యతీరాజరావు పార్క్‌లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఉదయం వాకింగ్ చేస్తూ పట్టభద్రులను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు సోమ రజశేఖర్, మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ భూసాని రాము, నాయకులు పెదగాని సోమయ్య, యాకోబ్ రెడ్డి, సోమ నరయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ పాఠశాలకు ఎంపికైన పాఠశాలలో పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలకు ఎంపికైన పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన పనులను విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. స్దానిక విద్య వనరుల కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన సమావేశంలో రామారావు పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 440 పాఠశాలలు, మండలంలో 28 ప్రభుత్వ పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద ఎంపికైనట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలలో కిటికీలు, తలుపులు, ఎలక్ట్రిసిటీ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతులు కమిటీ ద్వారా కొనసాగుతాయన్నారు.ఇందుకు గాను 25 శాతం నిధులు ఇప్పటికే మంజూరు అయ్యాయని తెలిపారు. పాఠశాల నిర్మాణంపై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎప్పటికప్పుడు సమీ క్షిస్తుందన్నారు. ఈ ఏడాది పాఠశాలల పునఃప్రారంభంలోగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేయాల్సిన మరమ్మతు పనులకు సంబంధించిన అన్ని పనులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడానికి కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎంఇవో బి.పూల్ చందు, ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, సుదర్శన్, శ్రీ రాం తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే హరిప్రియ పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు మెంబర్ రేణుక కుమారుడు జినక గౌతమ్(15) దామెర చెరువుకు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గుంతలో పడి చనిపోవడం జరిగింది. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హర్సింగ్ నాయక్ బుధవారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, పరామర్శించి, తండ్రి జింక లక్ష్మీనారాయణ, తల్లి రేణుకమ్మను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, వైఎస్ ఎంపీపీ తాత గణేష్, మండల నాయకులు బానోతు శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ కోటమ్మ, రేఖ యాకన్న, నీలారపు సంపత్, మందుల గణేష్, హెచ్ రమేష్, రవి, శ్రీవివాస్ పాల్గొన్నారు.

విద్యుత్తు షాక్‌తో పాడి గేదే మృతి

నవతెలంగాణ-మరిపెడ



విద్యుత్‌షాక్‌తో పాడి గేదే మృతి చెందిన సంఘటన మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎర్జెర్ల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గేదె యజమాని ఉప్పునూతల శ్రీను తండ్రి బుచ్చాలు తెలిపిన వివరాల ప్రకారం. మేతకు వెళ్లి 63 కేవీ ట్రాన్స్ఫార్మర్ వ్యవసాయ భూమి ప్రక్కన తక్కువ ఎత్తులో ఉండడం వలన ట్రాన్స్ఫార్మర్ షాక్ గురై మృతి చెందినట్లుగా యజమాని వాపోయాడు. గేదె విలువ దాదాపు రూ.50,000 ఉంటుందని, తనకు తగిన న్యాయం చేయాలని విద్యుత్ శాఖ వారిని రైతు కోరారు. కాగా సంఘటన స్థలానికి పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ చేరుకొని పంచనామ జరిపారు. ప్రభుత్వానికి రిపోర్టును అందిస్తామని తెలిపారు.

మృతి చెందిన కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సలుగు పూర్ణచందర్ ఇటీవల మృతి చెందగా కుటుంబాన్ని సందర్శించి పరామర్శించినట్లు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న తెలిపారు.బుధవారం మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లుతో కలిసి పూర్ణ చందర్ కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఎంతో మందికి ఎన్నో రకాలైన సేవలు అందించాలని ఆయన సేవలకు ప్రతి ఒక్కరు రుణపడి ఉన్నామని, ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు నావంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు రత్నపురం యాకయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులి వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మొనేందర్, మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి యాదగిరి, ఎంపీటీసీ శ్రావణ్ క్రాంతికుమార్, పులిగుండ్ల నారాయణ, నరసయ్య, హనుమంతు, ఓసీసీ మండలాధ్యక్షులు ఆకుల నరసయ్య, గ్రామ ఉపాధ్యక్షులు ఆకుల కొమురెల్లి, పాము వెంకన్న, గుండెబోయిన మల్లయ్య చంద్రు నాయక్ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీల నజర్..!

- పాలకుర్తి నియోజకవర్గంలో విస్తృత ప్రచారం
- పోలింగ్ సమీపిస్తుండడంతో జోరుగా అభ్యర్థుల పర్యటనలు

నవతెలంగాణ-తొర్రూరు

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల ప్రచారం జోరదుకుంది. ఇటీవలే లోక్‌సభ ఎన్నికల్లో ముగియడంతో పూర్తిస్థాయిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంపై పార్టీలు దృష్టి సారించాయి. రాజకీయ పార్టీలు గతంలో కన్నా ఎక్కువగా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోగా.. ఉమ్మడి జిల్లాలో ఆయా పార్టీల ప్రచారం హోరాహోరీగా సాగుతుంది. ఈనెల 27న పోలింగ్ జరగనుండగా ఇందుకు ఐదు రోజులు సమయమే ఉండడంతో ప్రచారంలో స్పీడ్ పెంచాయి. బీఆర్ఎస్ అభ్యర్థి తరఫున మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కాంగ్రెస్ అభ్యర్థి తరఫున పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, బీజేపీ నుండి నియోజకవర్గ ఇన్చార్జి రామ్మోహన్ రెడ్డిలో ప్రచారం, సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు.

బీఆర్ఎస్ విస్తృత ప్రచారం...

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి అభ్యర్థి నియోజకవర్గంలోని సన్నాహక సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గంతో పాటు వరంగల్, ఖమ్మం, నల్గొండలో పర్యటించి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని పిలుపు నిచ్చారు.

వ్యూహాత్మకంగా కాంగ్రెస్...

కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పాలకుర్తి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా నల్గొండ, ఖమ్మం జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో నాయకులతో కలిసి ప్రచార సమావేశాలకు హాజరయ్యారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం జిల్లాల వారీగా ఇన్చార్జిలను నియమించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు తొర్రూరు పట్టణంలో, నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో మార్నింగ్ వాక్‌లలో ఓటర్లను కలిసి తీన్మార్ మల్లన్న అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.

బీజేపీ ప్రచారం...

బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తరఫున నియోజకవర్గ ఇన్చార్జ్ రామ్మోహన్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పర్యటించి ఇతర నాయకులతో కలిసి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

మరో ఐదు రోజులే...

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌కు ఐదు రోజుల సమయమే ఉంది. ఈ నియోజకవర్గానికి 2021లో ఎన్నికలు జరగగా.. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడంతో ఉప ఎన్నిక జరుగుతుంది. ఈనెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, వచ్చే నెల 5న లెక్కింపు జరుగనున్నాయి. ప్రచారానికి సమయం తక్కువగా ఉండడంతో పోటాపోటీగా పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారు.

అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యేతర పనులలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఉపాధ్యాయులను తిరిగి పాఠశాలలకు పంపించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏ.మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె యాకూబ్ జిల్లా కలెక్టర్‌ని కలిసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులు విద్యేతర పనులలో పాల్గొనవద్దని, ఉన్న కొంతమంది ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, ఇతర శాఖలలో ఏళ్ల తరబడి తిష్ట వేసి పనిచేస్తున్నారని జిల్లా విద్యాశాఖధికారి దృష్టికి తీసుకువెళ్లినా చోద్యం చూస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మూతపడిన పాఠశాలలను సైతం తెరిపించి ప్రభుత్వ విద్యను పటిష్టం చేస్తామనడాన్ని స్వాగతిస్తున్నాం అన్నారు. దీనికనుగుణంగా జిల్లా విద్యా శాఖాధికారి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే మూతపడిన పాఠశాలలను తెరిపించి విద్యాశాఖ, ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. సబ్జెక్ట్ టీచర్స్ లేక విద్య కుంటుపడుతున్నందున అక్రమ డిప్యుటేషన్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరిని ఈ విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే వారి సొంత పాఠశాలలకు పంపించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, డిప్యుటేషన్లను రద్దు చేస్తామన్నారు.



కాంగ్రెస్‌ని విమర్శించే స్థాయి ఎర్రబెల్లికి లేదు

- టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదని మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ తొర్రూరు మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణాధ్యక్షుడు సోమ రాజశేఖర్‌లతో కలిసి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసిందని, రైతు పండించిన ప్రతి గింజను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా ఉంటుందన్నారు. త్వరలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను మీడియా ముసుగులో బ్లాక్ మెయిలింగ్ దందాలకు పాల్పడి అడ్డగోలుగా సంపాదిస్తున్నాడని మాట్లాడడం సిగ్గు చేటన్నారు. మల్లన్నపై కేసీఆర్ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి, కిషన్ యాదవ్, బిజ్జాల వర ప్రసాద్, ఎర్ర మల్లారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు 'పర్సా'

- సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్



నవతెలంగాణ-గార్ల

సింగరేణి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపడానికి ఉద్యమాలను ఆయుధంగా చేసుకుని గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమర శంఖం పూరించడానికి ఆద్యుడిగా నిలిచిన మహనీయులు పర్సా సత్యనారాయణ అని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. కార్మిక ఉద్యమ నేత, సీఐటీయూ అఖిల భారత మాజీ ఉపాధ్యక్షుడు పర్సా సత్యనారాయణ వర్ధంతిని స్దానిక మంగపతిరావు భవనంలో సీఐటీయూ అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్సా సత్యనారాయణ చిత్ర పటానికి శ్రీనివాస్ పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు.19 ఏండ్ల వయసులోనే కమ్యూనిస్టు ఉద్యమంలో చేరిన పర్సా తొలి నాళ్లలోనే నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాల్వంచ ఏరియా దళకమాండర్‌గా పని చేసి నిజాం ఆకృత్యాలపై ప్రజలను సమీకరించి పోరు నడిపిన నేతగా పేరుగడించారని అన్నారు. సీఐటీయూ జాతీయ నాయకులుగా పని చేసిన పర్సా దేశంలోని కార్మిక చట్టాలు కార్మికులకు ఉపయోగ పడేలా ఉద్యమాలు చేశారని అన్నారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో అరెస్టయిన పర్సాను సాధారణ జైలులో ఉంచకుండ ప్రత్యేక చెరసాలలో నెలల తరబడి బంధించారంటే పర్సా పోరాట పటిమను తెలియజేస్తుందని చెప్పారు. కమ్యూనిస్టు ఉద్యమంలో చేరిన పర్సా సత్యనారాయణ సీపీఎం పార్టీలో కీలక నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుని 1962లో పాల్వంచ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజాసేవ చేశారని, పర్సా సత్యనారాయణ ఆశయాలను సాధించేందుకు కార్మికులు, కార్మిక సంఘం నాయకులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు ప్రవీణ్ కుమార్, కోటయ్య, రాజేష్, రాము, అంజయ్య, ప్రసాద్, ఐ.వెంకటేశ్వర్లు, శ్యామ్, నవీన్, ఎల్లయ్య, రమేష్, విజయ్, ప్రసాద్, ఆడెపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతుకను శాసన మండలికి పంపాలి

- పట్టభద్రులారా ఆలోచించండి, రాకేష్ రెడ్డిని గెలిపించాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని శాసనమండలికి పంపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలంటే మండలిలో గళమెత్తే నాయకులు ఉండాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని, తీన్మార్ మల్లన్నను నమ్మె పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎన్నికల ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, టీఎస్జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్ బాబు, పాలకుర్తి యాదగిరి రావు, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, శ్రీ రాం రాము, పసులేటి వెంకట్రామయ్య, కృష్ణమూర్తి, రవి పాల్గొన్నారు.



బ్లాక్ మెయిల్ పీడా వదిలించుకోవాలని కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది..!

తొర్రూరు : కాంగ్రెస్ మోసపూరిత మాటలు విని ఇప్పటికే ప్రజలు మోసపోయారని, రానున్న గ్రాడ్యుయేట్ ఎలక్షన్ లో అందరూ గ్రాడ్యుయేట్స్ ఆలోచించి టిఆర్ఎస్ అభ్యర్థి విద్యావంతుడు రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ పట్టభద్రులను విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఎన్నికలు ఒక బ్లాక్ మెయిలర్‌కి ఒక విద్యావంతుడికి మధ్య జరుగుతున్న పోటీ అని అన్నారు. సోషల్ మీడియా వేదికగా చేసుకుని తాను ఒక ప్రశ్నించే గొంతుక అని చెప్పి ప్రజల్లోకి వెళ్లిన వ్యక్తి అదే సోషల్ మీడియాని అడ్డం పెట్టుకొని జోరుగా బ్లాక్మెయిల్ దందాలు చేసి డబ్బులు వసూలు చేసాడు, కానీ నేడు అదే సోషల్ మీడియా వేదికగా తాను చేసినటువంటి అక్రమాలు బ్లాక్మెయిల్ దందాలు అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న తీరు మనం చూస్తూనే ఉన్నాం అన్నారు. కాబట్టి ఇలాంటి వ్యక్తులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రతి ఒకగ్రాడ్యుయేట్ మీద ఉందన్నారు. కాబట్టి అద్భుతమైన వాగ్ధాటి పోరాటపటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించేతత్వం కలిగిన రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మీద ఉందని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎన్నికల ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహరావు, మండలాధ్యక్షులు పసుమర్తి సీతారాములు, నాయకులు డాక్టర్ సోమేశ్వరరావు, వెంకన్న, కుర్ర శ్రీనివాస్, అంకుష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు

- ధర్మారపు వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-దంతాలపల్లి

మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మండల అధ్యక్షుడు గుండగాని భరత్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో కార్యాలయం, గవర్నమెంట్ హాస్పిటల్, ఎంపీడీఓ కార్యాలయం యూనియన్ బ్యాంకు, గ్రామీణ బ్యాంకులో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగులను, ఓటర్లను కలిసి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సహదేవ్, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము శోభన్, మండల ఉపాధ్యక్షులు బండి నరేష్, కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు మహంకాళి సురేష్, యువ మోర్చా నాయకులు కిరణ్, బూత్ అధ్యక్షులు పోలిశెట్టి ప్రవీణ్, గంద్ర వెంకట్ రెడ్డి, పెండ్లి పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి : బల్ల శ్రీనివాస్

బచ్చన్నపేట : మండల కేంద్రంలో మండలాధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని మండల కేంద్రంలో ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల్లో పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు.ఈసందర్భంగా వారుమాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఒకటే పార్టీలో ఉంటూ నిరంతరం ప్రజల కోసం పోరాడుతూ ఉన్న వ్యక్తి ప్రేమందర్ రెడ్డి అని, ఇతర పార్టీల ఎమ్మెల్సీ అభ్యర్థులు రంగులు మార్చే ఊసరవెల్లి లాగా కండువలు మారుస్తూ ఉన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్సీ నిరుద్యోగులను మోసం చేసిందని ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా నిరుద్యోగులను నిండా ముంచుతుందన్నారు. పట్టభద్రులు ఆలోచించి బీజేపీ బలపరిచిన ప్రేమేందర్ రెడ్డికి మీ మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, మండల నాయకులు దొంతుల చంద్రమౌళి, జూకటి గణేష్,బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, మండల సీనియర్ నాయకులు కూరెళ్ళ వెంకట్ రెడ్డి, రావుల శ్రీకాంత్ రెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు వేసవిలో లోతు దుక్కులు దున్నుకోవాలి



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలం గ్రామ శివారులో రైతులు ట్రాక్టరుతో లోతైన దుక్కులు దున్నడం పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి వల్లంల ప్రవీణ్ వేసవి లోతు దుక్కుల వలన కలిగే లాభాలను వివరించారు. వానకాలం, యాసంగి పంటల తర్వాత తిరిగి వర్షాకాలం వచ్చే వరకు చాలా మంది రైతులు అవగాహన లేమితో భూమిని దున్నకుండా అలాగే వదిలేస్తారు. దీంతో కలుపు మొక్కలు పెరిగి భూమిలోని నీటిని, పోషక పదార్థాలను గ్రహించి భూమికి బలం (సత్తువ) లేకుండా చేస్తాయి. ఇదే వేసవిలో లోతు దుక్కులతో రైతన్నకు లాభాలు మెండుగా వస్తాయి. వేసవి లోతు దుక్కులతో భూమి పై పొరలు కిందికి, కింది పొరలు పైకి తిరగబడి నేల సారవంతంగా వృద్ధి చెందుతుంది. కలుపు యాజమాన్య ప్రక్రియ వేసవికాలం నుంచే చేపడితే కలుపు మందులను ఆశ్రయించకుండా రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులపై దృష్టి సారించడానికి వీలు కలుగుతుంది. వేసవిలో తప్పనిసరిగా లోతు దుక్కులు దున్నాలి. ఇలాంటి దుక్కులవలన భూమిలో ఉన్న కీటకాల గుడ్లు, లార్వాలు చనిపోవడంతో పాటు గడ్డిజాతులు అయిన తుంగ, గరికను అరికట్టవచ్చు. లోతు దుక్కులు నేలను చదును చేసే పనులే కాకుండా వేసవిలో వచ్చే జల్లులు, తొలకరి వర్షాలకు ఉపయోగించుకుని నేల అవసరాన్ని బట్టి పైపొరల్లోనికలుపు విత్తనాలు చాలా వరకు మొలక దశలోనే అంతరించిపోతాయి. అలాగే వాలుకు అడ్డంగా దున్నుకుంటే వర్షాలు కురిసినప్పుడు నీరు భూమి లోపలికి ఇంకుతుంది. నీటినిల్వ శక్తి పెరుగుతుంది. రైతులు వేసవిలో కురిసే వర్షాలకు లోతు దుక్కులు దున్నుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

దున్నకపోతే నష్టాలే..

యాసంగి పంటల కోతల తర్వాత చాలా మంది రైతులు భూమిని అలాగే వదిలేస్తారు. దీంతో ఖాళీ భూముల్లో కలుపు మొక్కలు, ఇతర గడ్డిజాతి మొక్కలు పెరుగుతాయి. ఇవి భూమిలోని నీటిని, పోషక పదార్థాలను గ్రహించి భూమికి సత్తువ లేకుండా చేసి, భూ సారాన్ని తగ్గిస్తాయి. భూమి లోపలి పొరల్లోని నీరు ఆవిరైపోతుంది. వేసవి దుక్కులు లేకుంటే తొలకరి వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా పోతుంది. వర్షాలతో భూమి కోతకు గురవుతుంది. ఖాళీ భూముల్లో చీడపురుగుల భారీగా వృద్ధి చెందుతాయి. ఫలితంగా రాబోయే పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

వేసవి దుక్కులే కీలకం...

వర్షాకాలం సాగుకు నెల రోజుల ముందు నుంచే పంట చేలను చదును చేసి దుక్కులు దున్ని తొలకరికి ముందే వి త్తుకోవడానికి సిద్ధం చేసుకోవాలి. పంటకో తల అనంతరం భూమిని వృథాగా వదిలి వేయకుండా లోతుగా దుక్కి దున్నితే పంటలను ఆశించే చీడ, పీడలను నివారించవచ్చు. అంతే కాకుండా వానలు కురిస్తే నీరు భూమి లోపలి వరకు చేరుతుంది. మొదటి సారి దుక్కులు దున్నిన తర్వాత రెండో సారి దున్నే ముందు పశువుల ఎరువు, వర్మీ కంపోస్టు లేదా చెరువు మట్టిని పొలంలో వెదజల్లితే పంట దిగుబడి సామర్థ్యం పెరుగుతుంది.

వ్యవసాయ విస్తరణ అధికారి వల్లంల ప్రవీణ్



నాగులమ్మకు 'బడితేల' దంపతుల మొక్కులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అత్యధిక మెజార్టీతో గెలుపొంది, రాష్ట్ర మంత్రి వర్గంలో కీలకమైన పదవిలో ఉండాలని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని మండలంలోని రుద్రారం ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య దంపతులు అసెంబ్లీ ఎన్నికల ముందు మండలంలోని కొయ్యూర్ అటవీప్రాంతంలో ఉన్న గిరిజన ఆరాధ్యదైవం నాగులమ్మకు మొక్కుకున్నారు. కాగా బుధవారం నాగులమ్మ ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, 116 కొబ్బరి కాయలతో మొక్కులు చెల్లించారు. ముఖ్య అతిథిగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వన్య ప్రాణిని రక్షించిన హమాలీ కార్మికులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్ పారెస్ట్ రేంజ్ పరిధి వల్లెంకుంట గ్రామ బీట్ అటవీ ప్రాంతం నుండి బుధవారం ఉదయం గ్రామ శివారులోకి వచ్చిన జింకను కుక్కలు వెంబడించాయి. కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం కాంట పెడుతున్న హమాలీ కార్మికులు గమనించి, సెంటర్ నిర్వాహకుడు కుక్కల భారీ నుండి జింకను కాపాడారు. అనంతరం మాజీ సర్పంచ్ శనిగరం రమేష్ ఆధ్వర్యంలో కొయ్యూర్ రేంజర్ కిరణ్ కుమార్‌కు సమాచారం అందించారు. రేంజర్ ఆదేశాల మేరకు వళ్లెంకుంట, తాడిచెర్ల సెక్షన్ ఆదికారులు ఇంతియాజ్, లక్ష్మన్ గ్రామానికి చేరుకుని జింకను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంతర్భంగా జింకను రక్షించిన వారిని అభినందించారు. కుక్కల దాడిలో గాయపడిన జింకకు చికిత్స చేయించి అడవిలో వదిలిపెట్టినట్లు తెలిపారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-చిట్యాల



రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు చేప ట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మిల్లర్లను ఆదేశించారు. బుధవారం చిట్యాల మండలం కైలాపురం గ్రామంలోని లక్ష్మీ నరసింహ ఆగ్రో ఇండ స్ట్రీస్ పారా బాయిల్డ్ రైస్ మిల్లు, పాశిగడ్డతండా, లక్ష్మీపురం తండాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతు పనులను ఆకస్మిక తని ఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారాబైల్డ్ రైస్ మిల్ కు చిట్యాల, మొగలపల్లి, టేకుమట్ల, రేగొండ మండలాల్లోని 26 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ఓపీఎంఎస్ ద్వారా కేటాయింపులు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ మిల్లుకు రవాణా చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ధాన్యం తేమశాతాన్ని పరిశీ లించారు. ప్రతి రోజు మిల్లులో 58 టన్నులు బియ్యం వస్తున్నట్లు తెలి పారు. వర్షాకాలం సీఎంఆర్ ఇంకా 200 మెట్రిక్ టన్నులు రావాల్సి ఉం దని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. 17శాతం కంటే అధికంగా తేమ శాతం ఉంటే బియ్యం తక్కువ వస్తాయని ఆయన పేర్కొన్నారు. తక్కువ ధరకు దాన్యం విక్రయించొద్దని రైతులకు సూచించారు. ఈ వర్షాకాలపు పంట నుండి రైతు బీమా ద్వారా పంట నష్టం వాటిల్లితే ఇన్సూరెన్స్ ద్వారా పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం రూ.2.50 లక్షలతో పాశిగడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను, లక్ష్మీపురం తండాలో రూ.2.25లక్షలతో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించి పాఠశాల ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటాలని సూచించారు. ఎత్తు పల్లాలు లేకుండా పాఠశాల అవరణలో ఉపాధి హామీ పనులు చేపట్టి మట్టితో నింపాలని అన్నారు. విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి వీలుగా వాషింగ్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. పనులు వేగంగా జరగాలని, పాఠశాల పునర్ ప్రారంభం నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని అన్నారు. సివిల్ సప్లై డీఎం రాఘవేందర్, డీఎస్ఓ నర్సింగరావు, ఎంపీడీఓ శ్రీలత, ఎంపీఓ రామకీష్ణ, పీఆర్ డీఈ వెంకటేశ్వర్లు, వీఓ అధ్యక్షురాలు పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొంటాం : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-గణపురం

తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం వర్షాలు ముందస్తుగానే కురిసే అవకాశం ఉన్నందున సత్వరమే కోతల ప్రారంభించి ధాన్యం విక్రయాలు చేయాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ చేసి కేటాయించిన మిల్లులకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 35 శాతం ధాన్యం కొనుగోలు చేశామని జూన్ 15 నాటికి మొత్తం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. తేమశాతం రాకపోవడం వల్ల బియ్యం తక్కువ వస్తాయని, విక్రయాల్లో నాణ్యత, తేమ శాతాన్ని పాటించాలని అన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ల ఫోన్ నంబర్లు ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలను ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1500 మెట్రిక్ టన్నులు తడిసిన ధాన్యం కొనుగోలు చేశామని అకాల వర్షాలు వల్ల జిల్లాలో పాక్షికంగా, పూర్తిగా పంట దెబ్బతిన్న 3 వేల ఎకరాలపై ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు ఆయన తెలిపారు. ఘన్‌పూర్ మండలంలో 500 ఎకరాల పంట నష్టం జరిగినట్లు నివేదిక పంపామని అన్నారు. ఏదైనా ఇబ్బంది వస్తే రైతులు నేరుగా తనను గాన, తనకు ఎస్ఎంఎస్ కానీ వాట్సప్ ద్వారా గాని తెలియజేస్తే చర్యలు తీసుకుంటామని సూచించారు. ముందస్తు సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలో దెబ్బతున్న చెరువులు, కాలువల మరమ్మతులు త్వరలో చేపడతామని అన్నారు. అనంతరం ధర్మారావుపేట శివారు గ్రామమైన నగరంపల్లిలో వర్షాలకు దెబ్బతిన్న పొలాలను కలెక్టర్ పరిశీలించారు. 17 శాతం తేమ వస్తే తక్షణం కొనుగోలు చేస్తామని సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, డిఎం రాఘవేందర్, జిల్లా సహకార అధికారి శైలజ, పీఏఈసెస్ చైర్మన్ కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

'తరుగు లేకుండా దిగుమతి చేసు కోవాలి'

నవతెలంగాణ - ములుగు



రైతుల నుంచి ఎలాంటి తరుగు లేకుండా ధాన్యాన్ని దిగుమతి చేసు కోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం వెంకటాపుర్ మండలం లింగాపూర్ గ్రామ సమీపంలోని ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీ ధాన్యం మిల్లును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులోని ధాన్యం దిగు మతులు ఎగుమతులు సంబంధించిన రికార్డ్స్ పరిశీలించి మిల్లింగ్ ప్రక్రి య జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మిల్లుకు వచ్చే ధాన్యం త్వర గా దిగుమతి చేసుకోవాలని, ఎలాంటి తరుగు విధించకుండా, రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని అన్నారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యానికి సంబంధించి ట్రక్ షీట్స్ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. మిల్లు యాజమాన్యం రైతులకు కట్టింగ్‌తో దిగుమతి చేసుకుంటున్నారా, ఇతర ఇబ్బందులకు గురి చేస్తు న్నారా అనే విషయాన్ని రైతులతో ఫోన్లో సంభాషించి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ బి రాంపతి, డీసీఓ సర్దార్ సింగ్, గోవింద రావుపేట తహసీల్ధార్ సుజన్‌కుమార్, ఎంపీడీవో, ఎంపీఓ పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

జిల్లాలో వరి ధాన్యం పండించిన రైతులు ఆందోళన చెంది తక్కువ ధరకు ధాన్యం అమ్మకం చేసుకోవద్దని, చివరి గింజ వరకు ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో 50వేల 175 ఎకరాలలో 1,04,775 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండిస్తున్నారని, రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడానికి జిల్లాలో ఎఫ్‌సిఐ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అకాల వర్షాల కారణంగా కొన్ని చోట్ల వరి ధాన్యం తడిసిందని, రైతులు కంగారుపడి రైస్ మిల్లర్లకు తక్కువ ధరకే అమ్ముకోవద్దన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా ఇప్పటికే వాజేడు మండలం వద్ద ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామన్నారు. రెండు ఫ్లయింగ్ స్కాడ్స్ నిత్యం పర్యటిస్తున్నారని మండల స్థాయిలో ఎమ్మార్వో ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 19న కురిసిన అకాల వర్షం కారణంగా 7000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం తడిసిందని, తడిసిన 7 వేల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా హెల్ప్ లైన్ నెంబర్ 9347416178లో సంప్రదించొచ్చని అన్నారు. మొలకెత్తిన వరి ధాన్యంపై ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి, డీసీఓ సర్దార్ సింగ్, డీపీఆర్ఓ ఎండీ రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నిరంతర విద్యుత్ అందిస్తాం...

ధాన్యం మొత్తం కొంటాం
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

రైతులకు నిరంతర విద్యుత్ అందిస్తామని విద్యుత్ కోతలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం గణపురం మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం సబ్ స్టేషన్‌లోని లాక్ బుక్స్ తనిఖీ చేసి ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యుత్ సరఫరాపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం సరికాదని అన్నారు. కరెంటు కోతలు ఎక్కడా లేవని, గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్థలు విధ్వంసమయ్యాయని విమర్శించారు.



ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా చేస్తే ఊరుకునేది లేదన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ విద్యుత్తు సరఫరా లేదో తనకు సమాచారం అందించాలన్నారు. అలాగే తడిచిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు తప్పకుండా కొనుగోలు చేయాలని అన్నారు. లేదంటే నేరుగా తమకు సమాచారం అందిస్తే రైస్ మిల్లులపై చర్యలు తీసుకుంటామన్నారు. మొలకొచ్చిన విత్తనాన్ని కూడా కొనుగోలు చేస్తా



మన్నారు. త్వరలో పంట నష్టపరిహారంపై ఒక అంచనాకు వస్తామని, రైతులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. పూర్తిగా నిర్మించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ ను పిలిపించి పనులు పూర్తయ్యేలా చూస్తామన్నారు.

జర్నలిస్టులకు
ఇంటి స్థలాలతో పాటు ఇండ్లు నిర్మిస్తాం

భూపాలపల్లి నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇండ్లు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. గతంలో తీసుకున్న జర్నలిస్టులకు కాకుండా ఎలాంటి లబ్ధి చెందని జర్నలిస్టులను గుర్తించి వారికి ఇండ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు రూ.6లక్షలు, బీసీలకు రూ.5లక్షల చొప్పున మంజూరు చేసి వారిని ఆదుకుంటానని హామీ ఇచ్చారు. చిన్న పెద్ద లేకుండా అన్ని పత్రికల విలేకరులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అశోక్, ఎంపీటీసీ శివశంకర్‌గౌడ్, కోఆప్షన్ చోటేమియా, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ సర్పంచ్ దేవేందర్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కష్ణ, నాయకులు కట్కూరి శ్రీనివాస్, మండ అశోక్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య తెలిపారు. మండల కేంద్రంలో పార్టీ జనరల్ బాడీ సమావేశం పార్టీ జిల్లా నాయకులు దావూద్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా నాగయ్య హాజరై మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలతో కల్లాల్లో రైతులు ఆరబోసిన వరి ధాన్యం, ధాన్యం బస్తాలు తడిచి మొలకలు వస్తున్నాయని అన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందే తప్ప



సరైన రేటును నిర్ణయించడం లేదన్నారు. మేలు రకం ధాన్యానికి ప్రకటించిన రేటునే తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. మిల్లర్లు తేమ పేరుతో రెండు నుంచి మూడు కిలోల వరకు తరుగుతీస్తూ రైతుల పుట్టగొడుతున్నారని ప్రభుత్వం మిల్లర్ల తీరును ఖండించాలన్నారు. వరి ధాన్యానికి బోనస్ ను ప్రకటించిన ప్రభుత్వం కేవలం సన్నాలకు మాత్రమే ఇస్తాననడం సమంజసం కాదన్నారు. అన్ని రకాల ధాన్యాలకు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి చేతకొచ్చిన పంట ఒకసారిగా తడవడంతో వారి కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయని, ప్రభుత్వం రైతుల కన్నీళ్లను తుడిచే ప్రయత్నం చేయాలి తప్ప వారి నోట్లో మట్టి కొట్టడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి నాయకులు బిరెడ్డి సాంబశివ పొదిళ్ల చిట్టిబాబు గ్యానం వాసు, కొప్పుల రఘుపతిరావు, చాగంటి చిన్న పెదమ్ రమాదేవి, పాయం కుమారి, బచ్చల కృష్ణ బాబు, మురళి, తదితరులు పాల్గొన్నారు.



తాడిచెర్లలో త్వరలో సెంట్రల్ లైటింగ్ : మంత్రి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భరోసా ఇచ్చారు. బుధవారం తాడిచెర్లలో గ్రామ దేవతల బొడ్రాయి శ్రీదేవి, భూదేవి, పోచమ్మ, పోత రాజుల విగ్రహం పునర్‌ప్రతిష్ఠాపన చేసి ఏడాది అయిన సందర్భంగా గ్రామస్తులు మారు కొలుపు నిర్వహించారు. మంత్రి హాజరు కాగా గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కిషన్ రావు పల్లి నుంచి ఆటవీమార్గం భూపాలపల్లి వరకు రోడ్డు, నాగులమ్మ నుంచి తాడిచెర్ల మానేరు బ్రిడ్జి వరకు సెంట్రల్ లైటింగ్ త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు తండ్రి సంవత్సరీకంలో పాల్గొని కిషన్ రావుపల్లి నుంచి ఆటవిమార్గం గుండా భూపాలపల్లికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేటీపీపీని ఏఎస్‌ఓల బందం సందర్శన

నవతెలంగాణ-గణపురం

గ్రామీణ స్థాయి స్టడీ కోసం వచ్చిన ఏఎస్‌ఓలు పాయల్, మేఘా భారతి, రిషి రాజ్, పూజా సింగ్, శివం కందేల్వాల్, జై ప్రకాష్ బందం సభ్యులు బుధవారం మండల పరిధి కేటీపీపీని సందర్శించారు. విద్యుత్ ఉత్పత్తిని అక్కడి ఏఈలను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ మొత్తం కలియ తిరుగుతూ అక్కడి యంత్రాలను, వాటి పనిని గమనించారు. అనంతరం చెల్పూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రజల స్థితిగతులను, ఆర్థిక అసమానతలను తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాల గురించి, వారి పిల్లల చదువుల వివరాల సేకరించారు. గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు డిజిటల్ క్లాసులపై అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీలో స్వయం సంవృద్ధి సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. వారి నుండి స్వయం సమద్ధి సంఘాల పని తీరు, వాటికి వచ్చే లోన్లు, వాటితో మహిళలు చేసే పనుల గురించి తెలుసుకున్నారు. మహిళల ఆర్థిక స్వావలంభన కోసం స్వయం సమద్ధి సంఘాలు కృషి చేస్తున్నాయని అభినందించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి, ముక్కెర హేమంత్, ఏపీఎం ఇమామ్, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, స్వయం సహకార సంఘం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎదుర్కోలు మహోత్సవం

నేడు స్వామి వారి తిరుకల్యాణం

నవతెలంగాణ-మంగపేట

మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణం సందర్భంగా ఒకరోజు ముందుగా బుధవారం స్వామివారి ఉదుర్కోలు ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీ వేణుగోపాల స్వామికి తిరుమల శ్రీకృష్ణ సహస్రనామార్చన స్తోత్రం పారాయణం కార్యక్రమాలను చేశారు. సాయంత్రం ఏడు గంటల తర్వాత మల్లూరు గ్రామంలోని కళ్యాణ మండపం వద్ద భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి వచ్చిన అమరవాది మురళి కృష్ణమాచార్యుల బృందం ఎదుర్కోలు కార్యక్రమాన్ని వైభవవోపేతంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ఊరేగింపుగా గుట్ట మీద నుండి గ్రామంలోకి తీసుకొచ్చి మల్లూరు గ్రామ మాడ వీధుల్లో ఘనంగా ఊరేగింపు చేశారు.



వెంటనే పోస్టింగులు ఇవ్వాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ- ములుగు

ఆర్డర్ కాపీలు పొందిన ఉపాధ్యాయులకు వెంటనే పోస్టులు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీఎల్ రవి డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగులను ఇబ్బంది పెట్టిందని ఇప్పుడున్న ప్రభుత్వం కూడా అలానే ఇబ్బంది పెడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి 4న ఆర్డర్స్ ఇచ్చి నిరుద్యోగుల జీవితాలతో ఆశలు కల్పించిందన్నారు. ఎంపీ ఎన్నికల కారణంగా పోస్టింగులు ఇవ్వడం కుదరలేదని అన్నారు. మూడు నెలలుగా పోస్టింగ్‌ల కోసం ఎదురు చూస్తున్నా ప్రస్తుత పరిస్థితి అటు ప్రైవేట్ పాఠశాలలో పనిచేయకుండా ఇటు ప్రభుత్వ పోస్టింగులకు ఆలస్యం వల్ల గందరగోల పరిస్థితి నెలకొందన్నారు. దీంతో వారి కుటుంబ జీవనం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న పాఠశాలలో కూడా వారికి ఉద్యోగం వచ్చిందని తీసివేశారని, వేరే పాఠశాలలో వాళ్ళని తీసుకునే పరిస్థితి లేదని అన్నారు. జూన్ 12న పాఠశాలల ప్రారంభం అవుతున్నందున ఎక్కడ పోస్టింగ్ ఇస్తారో తెలువక పిల్లల చదువు నివాసం ఎక్కడ ఉండబోతుందో అనే విషయం ఇబ్బందిగా మారిందన్నారు. గురుకుల పాఠశాలలో తరగతులు నిర్వహణ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం టీఆర్ఈఐబి అధికారులు, సొసైటీ అధికారులు వెంటనే స్పందించి జూన్ 12 లోపు పోస్టింగ్ ఇప్పించా లన్నారు. లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు బైరేష్, స్వామి, రాంప్రసాద్, బాలు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న 'వాసం వెంకటేశ్వర్లు'

నవతెలంగాణ -తాడ్వాయి



మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను యూత్ అసోసియేషన్ కమిషనర్ వాసం వెంకటేశ్వర్లు బుధవారం దర్శించుకున్నారు. సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఎండోమెంట్ అధికారులు పూ జారులు ప్రసాదం అందించి సన్మానించారు. యూత్ సర్వీసెస్ కమీషన్ వాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వనదేవతలను దర్శించుకోవడం ఎంతో ఆహ్లాద కరంగా ఉందన్నారు.

మంత్రి సీతక్కకు ఆహ్వానం : లోకని రాజు

నవతెలంగాణ- ములుగు

నేడు జరిగే నాంచారమ్మ మహా జాతరకు ముఖ్యఅతిథిగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క రానున్నట్లు నాంచారమ్మ దేవాలయ చైర్మన్ లోకిని రాజు తెలిపారు. బుధవారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంత్రి సీతక్కకు నాంచారమ్మ ఆలయ కమిటీ చైర్మన్ లోకిని రాజు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ వెంకటాపూర్ మండలంలోని రామంజపురం గ్రామ పొలాల మధ్య ఉన్న నాంచారమ్మ ఆలయంలో మహా జాతర జగనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, బండి శీను,బుర్ర సమ్మయ్య, చిర్ర గణేష్ నాంచారమ్మ ఉత్సవ కమిటీ డైరెక్టర్లు కేతిరి బిక్షపతి, పల్లకొండ భాస్కర్, దేవర్ల సతీష్, కోనేటి రాజు, మానుపాటి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

లక్నవరం నీరు దెయ్యాల వాగులోకి.. : ఏఈ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్నవరం చెరువు నీటిని తూముల మరమ్మత్తు కొరకై దెయ్యాలవాగులోకి వదలబోతున్నట్లు ఏఈ ఉపేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉపేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం లక్నవరం చెరువులో 18 అడుగుల పైబడి నీరు నిలువ ఉందని 20 లక్షల పైచిలుకు రూపాయల వ్యయంతో తూముల మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉన్నందున నిధులు కూడా మంజూరయ్యాయని, నీరు అధికంగా ఉన్న పరిస్థితుల్లో సాధ్యం కాకపోవడం వల్ల సుమారు 10 అడుగుల పైబడి నీటిని దెయ్యాలవాగులోకి విడుదల చేయనున్నట్లు తెలిపారు.ఉన్నతాధికారుల ఆదేశాలు అందితేనే నీటిని విడుదల చేస్తామని అన్నారు. అభివృద్ధి కోసమే నీటిని విడుదల చేయాల్సి వస్తుందని అన్నారు. చెరువు అభివృద్ధిలో రైతుల సహకారం అవసరమని అన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జి

నవతెలంగాణ - ములుగు



ఈ నెల 27 న నిర్వహించే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిం చాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు శిక్షణా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. ములుగు నియోజకవర్గ వ్యాప్తం గా 10,299 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకో నున్నారని, 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికలో 20 మంది పీఓలు, 20 మంది ఏపిఓలు, 40 మంది ఒపిఓలకు విధులు కేటాయించామన్నారు. బ్యాలేట్ జారీ తదుపరి కౌం టర్ ఫైల్‌పై ఓటరు సంతకం తీసుకోవాలన్నారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బాలేట్ చెల్లుబాటు కాదని స్పష్టం చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్ పై పోలింగ్ ఆఫీసర్ సంతకం చేయాలని తెలిపారు. ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. 26వ తేదీన మెటీరియల్ ఇస్తామని, అదే రోజు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని మరుసటి రోజు పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయా లని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఆర్‌డీఓ శ్రీని వాస్‌కుమార్, డీఎంహెచ్‌ఓ అప్పయ్య, పీఆర్ ఈఈ అజయ్ కుమార్, సివిల్ సప్లై డీఎం డి రాంపతి, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్‌రెడ్డి, డీసీఓ సర్దార్‌సింగ్, డీపీఆర్‌ఓ ఎండి రఫీక్, బీడబ్ల్యూఓ స్వర్ణలత, అగ్రికల్చర్ ఏడీ కే శ్రీపాల్, ఆర్టీవో సిరాజ్ రెహమాన్, తహసీల్ధార్ ఎం విజయభాస్కర్, కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, సూపరింటెండెంట్ శివకుమార్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు : సీఐ

నవతెలంగాణ-గోవిందరావుపేట



వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్ప వని పస్రా పోలిస్‌స్టేషన్ సీఐ వి శంకర్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విత్తన, పురుగు మందుల వ్యాపారులతో ఎస్ఐ ఏ కమ లాకర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ శంకర్ మాట్లాడారు. రానున్న ఖరీఫ్‌కు విత్తన వ్యాపారులు మేలైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, అమ్మిన ప్రతి పాకెట్‌కు సరి అయిన బిల్లులు ఉండాలని చెప్పారు. తప్పకుండా స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని, నాసిరకం విత్తనాలను, గడువు తీరిన మందులను రైతులకు అమ్మితే ఉపేక్షించేది లేదని అన్నారు. ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి పొందిన విత్తన కంపెనీలు అమ్మే విత్తనాలను మాత్రమే మార్కెట్ లోకి తేవాలని అన్నారు. బోగస్ కంపెనీలు అమ్మే వాటిని ప్రోత్సహించొద్దని అన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'మావోయిస్టులకు సహకరించొద్దు'

నవతెలంగాణ-మహదేవపూర్



మావోయిస్టులకు సహకరించొద్దని మహదేవపూర్ సీఐ రాజేశ్వరావు పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దంపేట గ్రామంలో బుధవారం కమ్యూనిటీ ప్రోగ్రాంలో భాగంగా గ్రామాన్ని సందర్శించి ఇంటింటా సోదాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై మాట్లా డారు. గుడుంబా మత్తు పదార్థాలు , వేటగాళ్ల ఉచ్చులు అమర్చకూడదని సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో చిన్న చిన్న సమస్య వస్తే నేరుగా పోలిస్ స్టేషన్‌కి వచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు. మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత ఉపాధి ఉద్యోగం కోసం శిక్షణ ఇస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పవన్‌కుమార్, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

పాషా కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మైనారిటీ సెల్ మండల మాజీ అధ్యక్షులు చాంద్ పాషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పరామర్శించారు. ఆయనవెంట భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొలుసాని లక్ష్మీ నరసింహరావు, మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి, తిరుపతి, శనిగరపు రాజేందర్,సీనియర్ నాయకులు జనయ్య, యూత్ నాయకులు చింటూ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం మే 23, 2024 www.navatelangana.com

పూర్వ విద్యార్థులు సహాయం

నవతెలంగాణ - తాడ్వాయి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం గొల్ల గూడెం గ్రామానికి చెందిన ఇర్ప రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన క్లాస్మేట్స్ 1991-92 తాడ్వాయి ఆశ్రమ పాఠశాల కు చెందిన బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం దశదినకర్మకు హాజరై, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబానికి 25వేల రూపాయల నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇర్ప రామయ్య మన మధ్యలో లేకపోవడం బాధాకరం అన్నారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో బాదిత కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాంచారమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి



నేడు రామానుజాపురంలో నాంచారమ్మ జాతర
కాకతీయుల కాలంలో
రామప్ప గుడితోపాటు ఆలయం నిర్మాణం
నాలుగు రాష్ట్రాల నుండి
తరలి రానున్న ఎరుకలు

నవతెలంగాణ- ములుగు (వెంకటాపూర్)

ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలం రామంజపూర్ సమీప శివారులో నాంచారమ్మ జాతరకు ఏర్పాటు సిద్ధం చేశారు. గురువారం జాతర ప్రారంభానికి సిద్ధంగా ముస్తాబయింది. ఎనిమిది వందల సంవత్సరాల క్రితం తెలుగు మాట్లాడే ప్రజలందరినీ ఏకం చేసి పరిపాలించిన కాకతీయ రాజుల కాలంలో రామప్ప దేవాలయంతో పాటు అద్భుత శిల్ప సంపదతో నిర్మించబడింది ఎరుకల నాంచారమ్మ ఆలయం. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామ సమీపంలోని పచ్చని పంట పొలాల మధ్య నిర్మించిన నాంచారమ్మ ఆలయం(పంచకూటాలయం) కాలక్రమంలో పూజలకు నోచుకోక నిరాదరణకు గురైంది. పురావస్తు శాఖ అధికారులు అభివద్ధి పేరుతో పునర్నిర్మాణం చేస్తామని ఆలయాన్ని విప్పి కుప్ప పెట్టారు. సమీపంలోని చెంచు కాలనీ అటవీ ప్రాంతంలో కొన్ని శిల్పాలు, మరికొన్ని రామానుజాపూర్ గ్రామ శివారులో చిందరవందరగా పడేశారు. ఎంతో విశిష్టత కలిగిన ఆలయం వద్ద తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు ఆధ్వర్యంలో 8 సంవత్సరాలుగా ప్రతిఏటా వైభవంగా జాతర నిర్వహిస్తున్నారు.

ప్రతి సంవత్సరం ఎరుకల నాంచారమ్మ జాతర వైభవంగా జరుగుతుంది. 2018లో మొదటిసారి జాతర నిర్వహించగా ఈసారి మే 23న జాతర నిర్వహించనున్నారు. నాంచారమ్మను దర్శించుకునేందుకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి ఎరుకల కులస్తులు భారీగా తరలిరానున్నారు. జాతర మొదటి రోజు లక్ష్మీదేవి పేట గ్రామం నుంచి ఎరుకల కులస్తులు సంప్రదాయ బద్ధంగా వస్తున్న ఆచారాల ప్రకారం డప్పు చప్పుళ్ళ మధ్య నైవేద్యం తీసుకువస్తారు. రామానుజాపూర్ గ్రామంలో కోలాటాలు వివిధ వేషధారణలతో ఉన్న ఎరుకల కులస్తులు తమ వైవిధ్యాన్ని చూపిస్తారు. లిపిలేని వీరి భాష ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. నాంచా రమ్మకు మొక్కులు చెల్లించిన తర్వాత నాంచారమ్మ వేషధారణతో ఉన్న ఎరుకల యువతులు, మహిళలు, టఔద్దుల వద్ద ఆసక్తి ఉన్నవారు సోది చెప్పించుకుంటారు. యువకులు ఏకలవ్యుని వేషధారణలో కనిపిస్తారు. ఐదు రోజులపాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే స్థానిక భక్తులు నాంచారమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. తిరుగువారం రోజు ఎరుకల కులస్తులు నాంచారమ్మకు ప్రత్యేక మొక్కులు చెల్లించడంతో జాతర ముగుస్తుంది.

అధికారులు సౌకర్యాలు కల్పించేనా....

8 సంవత్సరాలుగా జాతర జరుగుతుండగా ప్రతిసారి జాతరకు వచ్చే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో మాత్రం అధికారులు ప్రతిసారి నిర్లక్ష్యం చూపుతున్నారు. వేసవి కాలం కావడంతో కనీసం తాగునీటి సౌకర్యం కల్పించడంతోపాటు వైద్య సౌకర్యం కల్పించేలా అధికారులు చొరవ చూపాల్సి ఉంది. ప్రధాన రహదారి నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న నాంచారమ్మ జాతరకు ప్రస్తుత జిల్లా కలెక్టర్ రోడ్డు సౌకర్యం కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపారు. ఆలయానికి చెందిన భూమి కొంత అన్యాయక్రాంతం కాగా భూమిని రక్షించి చుట్టూ ప్రహరీ నిర్మించేలా అధికారులు చొరవ చూపాల్సి ఉంది. ప్రతి ఏటా జరిగే జాతరకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉంది.

దెబ్బతిన్న పంట పొలాలు



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చేల్పూర్ మలహల్‌రావు మాటు సమీపంలో చేతికొచ్చే దశలో పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం దెబ్బతిన్న వరి పంటను రైతులు చూసి బోరుమన్నారు. వరి పంటలు కోతకు వచ్చి కోసే సమ యంలో భారీ వర్షాలతో పొలాలు మొత్తం మునిగిపోయాయన్నారు. దీంతో మొలకలు వచ్చాయని కన్నీళ్లు పెట్టుకున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రైతులు కున్నారపు రాజయ్య, బండారి రవీందర్, మొగులోజు హయగ్రీవచారి, జూకంటి భద్రయ్య, చెప్పాల నిర్మల, తోట రాకేష్, పెరక గోవిందు, నీలారపు రాజమౌళి, నీలారపు చంద్రశేఖర్, బావడ్లపెల్లి కోటి, కోరె కిరణ్, అడుప సమ్మయ్య, దాసరీ రవీందర్, కడిగిన రమేష్ ఉన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి

నవతెలంగాణ -తాడ్వాయి

ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండలం, దామరతోగు గ్రామానికి చెందిన మొక్కటి రోహిత్(26) కొన్నేళ్లుగా కుంజ బుజ్జి రాములు ఓనర్ వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. దామరతోగు నుండి ఓనర్ అత్తగారింటికి మొద్దులగూడెం వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో కొడిశెల దాటాక చెక్కల వొర్రె వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. దానిపై ఉన్న మరో వ్యక్తి దునకడంతో ఆయన క్షేమంగా ఉన్నాడు. డ్రైవర్ తలపై ట్రాక్టర్ పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం ఏటూర్‌నాగారం ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాల్య వివాహాలను అరికడదాం : టేకుమట్ల సంధ్య

నవతెలంగాణ - ములుగు



బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత తీసుకోవాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం - కౌన్సిలర్ టేకుమట్ల సంధ్య అన్నారు.బుధవారం ములుగు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామకృష్ణ అధ్యక్షతన బాల్య వివాహాల నిరోధక చట్టం పట్ల పంచాయతీ కార్యదర్శులకు సెన్సిటైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ బాల్య వివాహ చట్టం 2006 గురించి తెలియజేశారు. బాల్య వివాహాల సమాచారం ఉంటే సంబంధిత జిల్లా బాలల పరిరక్షణ విభాగం, 1098 సిబ్బందికి అందించాలన్నారు. తద్వారా బాల్య వివాహం నిలిపివేస్తారని అన్నారు. బాల్య వివాహం ఆపు చేసిన వారిని బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి మైనర్ పిల్లల భవిష్యత్ పరంగా పిల్లలకు తగిన న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు. జీవో 19 ఉల్లంఘిస్తే శిక్ష తప్పదని అన్నారు. ఇప్పటివరకు ములుగు జిల్లాలో 150 పెళ్లిళ్ల వరకు ఆపామని అన్నారు. ఇది పంచాయతీ కార్యదర్శుల సహకారంతో సాధ్యమైందన్నారు. బాల్య వివాహాలతో పాటు ఇతర బాలల హక్కుల పరిరక్షణ ఉల్లంఘనలను అరికట్టేందుకు గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేశామని అన్నారు. నెలవారీ సమావేశాలు నిర్వహించేలా పంచాయతీ కార్యదర్శులు చొరవ చూపాలని సూచించారు. దీనివల్ల గ్రామాలలో బాలలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైతే వాటికి తక్షణ పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం ఎంపీడీవో రామకృష్ణ, హాజరై మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఎలాంటి బాలల సమస్యలు వచ్చినా తమ శాఖ తరపున పంచాయతీ కార్యదర్శుల ద్వారా సహకారం అందిస్తున్నామని అన్నారు. గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేసే విధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రాజు, డిసిపియు సోషల్ వర్కర్ సుమన్, అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అన్ని ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



వరంగల్-ఖమ్మం-నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణలో భాగంగా కోసం ఎన్నికల సామాగ్రి పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ షభరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ) సీహెచ్ మహేందర్‌జితో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 26న ఎన్నికల మెటీరియల్ పంపిణీ, 27న రిసెప్షన్ సెంటర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెటీరియల్ పంపిణీకి, స్వీకరణకు నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ 26, 27 తేదీల్లో సిబ్బందికి తాగునీరు, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేయాలని సూచించారు. 27న పోలింగ్ సామాగ్రి స్వీకరించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి పై పరిశీలన చేయాలని ఆదేశించారు. 26న మెటీరియల్ తీసుకున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకుని పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్. ముగిసిన అనంతరం రిసెప్షన్ కేంద్రం నుండి పటిష్ఠ భద్రత మధ్య నల్లగొండ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి తరలించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రేమేందర్‌రెడ్డిని ఆదరించాలి'

నవతెలంగాణ - ములుగు

వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని ఆదరించాలని ప్రేమేందర్ రెడ్డి సతీమణి కోరారు. బుధ వారాం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయా లలో, అబ్బాపూర్ గ్రామంలో ఓటర్లను కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ములుగు జిల్లా ఎమ్మెల్సీ ఇన్‌చార్జి కుమ్మరి శంకర్, జిల్లా అధ్య క్షుడు సిరికొండ బలరాం, మహిళ మోర్చా ఇన్‌చార్జి మంజుల రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా గొంతుకగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్ని స్తున్న ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ములుగు బీజేపీబీ జిల్లా నాయకులు శీలమంతుల రవీంద్ర చారి, జినుకల క్రిష్ణాకర్ రావు, చల్లూరి మహేందర్ దొంతి రెడ్డి, రవి రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు గాదం కుమార్, బీజేవైఎం జిల్లా నాయకులు బొజ్జ సిద్దార్థ పాల్గొన్నారు.